మార్చి - 2025

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పుత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| స్వబుద్ధిని ఆధారం చేసుకోవద్దు | హన్నాకృప డెస్క్ | 07 |
| కోటివిద్యలు 'కోటి' కొరకే | కె.ఇ. రాజేంద్ర | 08 |
| మధ్యకాలము | హన్నాకృప డెస్క్ | 9 |
| దాసరి శివప్రసాద్ | సాక్ష్యము | 10 |
| నీ సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 13 |
| క్రొత్తకోణాలు | అద్దంకి జాన్‌వెస్లీ | 14 |
| బలిపీఠం | డా॥ సుష్మ, నెల్లూరు | 17 |
| ఘనత కోరుకొనవద్దు | కె.ఇ.రాజేంద్ర | 18 |
| ఏ అపాయము నీ దరి చేరదు | హన్నాకృప డెస్క్ | 19 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| సాలెగూడు | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-03 | | 24 |




**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**
B.A.,B.L.,


**చందా వివరాలు :**
సంవత్సర చందా రూ. **350/-**
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-


**చిరునామా :**
ఎడిటర్, హన్నాకృప
పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లోపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
సెల్ : 9440217726


| సీరియల్ నంబరు | |
|---|---|

**బ్యాంకు అకౌంటు వివరాలు :**
A/c Name: **K. Emmanial Rajendra**
A/c No.: **10957294340**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890

**సంపాదకీయం....**

# నీ ప్రాణమునకు మూలము

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

ఈ లోకంలో మన పుట్టుకకు కారణం దేవుడు. మనం పుట్టాకనే ఈ లోకంలో మనకు అమ్మ, నాన్న, అక్క చెల్లి, అన్న, తమ్ముడు, భార్యా, కుమారుడు, కుమార్తె అనే బంధాలు ఏర్పడతాయి. మన ప్రాణమునకు మూలము దేవుడు అనే భావనను మరుగుపరచటానికి ఈ లోకంలో బంధువులు, స్నేహితులు, ఆప్తులు, సన్నిహితులు అని ఎన్నో బంధాలను మన ముందు ఉంచుతుంది సాతాను. ఆ బంధాల ముసుగులో మన ప్రాణమునకు మూలమైన దేవున్ని మరిచిపోతాము. తల్లిదండ్రులను ప్రాణంగా ప్రేమించే బిడ్డలు ఈ భూమి మీద వారు పుట్టటానికి కారణం వారి తల్లిదండ్రులు అనుకుంటారు. అందుకే, 'నాకు జన్మనిచ్చారు' అని తల్లిదండ్రులకు కృతజ్ఞత కలిగి ఉంటారు. వారి కోసం సుఖసంతోషాలను త్యాగం చేస్తారు. పుట్టుకతో ఏర్పడే బంధాలు కాక మనం ఏర్పరచుకొనే బంధాలు కొన్ని ఉంటాయి. మనకు ఏ సంబంధంలేని వ్యక్తులను కూడా విపరీతంగా ప్రేమిస్తాం, వాళ్ళ కోసం ఏం చేయడానికైనా తెగిస్తాము, చివరికి చావడానికైనా. మనం ప్రాణాపాయంలో ఉండి ఎవరైనా మనకి రక్తదానమో, అవయవ దానమో చేస్తే మనం వారిపట్ల కృతజ్ఞత కలిగి ఉంటాము. మనకి పునర్జన్మనిచ్చారు అని వారిపట్ల ఆరాధన భావము కలుగుతుంది. అయితే దేవుడు మనల్ని తల్లిగర్భములో ప్రవేశపెట్టి ఈ భూమి మీదకు వచ్చే వరకు అనగా తొమ్మిది నెలలు తల్లిగర్భములో మనకు ప్రాణవాయువునిచ్చి, శరీర నిర్మాణము చేపట్టి మనకు ప్రాణమిచ్చి, అందం, ఆరోగ్యం, తెలివి తేటలు ఇచ్చి, ఈ భూమ్మీద మనం సంతోష సమాధానాలతో బ్రతకాలని కోరుకొనే దేవునిపట్ల మనం ఎంత కృతజ్ఞత కలిగి ఉంటున్నాము? కీర్తనలు 139:13-16 వరకు చూచినట్లయితే *"నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లిగర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే... నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను"* అని దావీదు తన పుట్టుకనుబట్టి దేవునికి కృతజ్ఞత కలిగియున్నాడు. దేవుని కోసం ఒక చిన్న త్యాగమైనా చేస్తున్నామా? లేదా? అన్నది మనకి మనమే పరీక్షించుకోవాలి. ఒకవేళ మనం దేవుని కోసం ఏమైనా చేస్తున్నామంటే, అది దేవుని నుండి ఆశీర్వాదాలు, మేలులు ఆశించే చేస్తాము తప్ప, దేవున్ని ప్రేమించి చేయము. బిడ్డలని ప్రేమించే తల్లిదండ్రులు 'వాళ్ళు సంతోషంగా ఉంటే మాకేం చేయకపోయినా పర్వలేదు' అంటుంటారు. అలాగే బిడ్డలు కూడా 'మా తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే చాలు, వాళ్ళకోసం మేము ఏమైనా చేస్తాం' అంటుంటారు కదా! అయితే మన ప్రాణములకు మూలమైన దేవుని కోసం 'మేమేమైనా చేస్తాము, దేవుడు మాకేం చేయకపోయనా పర్వలేదు' అని అనుకునేంతగా మనం దేవున్ని ప్రేమించగలమా? *"చూడుము నా యరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను" (యెషయా 49:16)*. నీ తల్లికానీ, నీ తండ్రికానీ వారి అరచేతుల మీద నీ పేరు చెక్కుకుంటారా? తల్లి మరచినా, తండ్రి మరచినా నేను నిన్ను మరువను అని చెప్పిన దేవుని ప్రేమను గుర్తించగలుగుతున్నామా? మనం దేవుని కోసం కష్టపడక పోయినా పరవాలేదు. కనీసం కృతజ్ఞత కలిగి ఉంటున్నామా? ఆలోచించండి.

**- కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 1095729434O**

# జప్నత్పనేహు



**(యోసేపు జీవిత చరిత్ర)**

- కొడవటికంటి

భోజనాలు అయిన తరువాత సాయంకాలం నాలుగు గంటల వరకు విశ్రాంతి. మరలా ఎనిమిదిమంది బానిసలు యోసేపును తీసుకొని వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నారు. వీళ్ళు యోసేపు దేహసంరక్షకులు కూడా. అందువలననే పూర్తిగా ఆయుధాలు ధరించి ఉన్నారు. అప్పటికి మెంఫిస్ పట్టణమంతా ఉదయం నుండి జరిగిన విషయాలు, రాత్రి ఫరో కలలను కనటం, ఐగుప్తు దేశంలోని జ్ఞానులు, శకునగాండ్రు, విద్వాంసులు చెప్పలేని కలభావం చెరసాలలోని ఒక హెబ్రీ యువకుడు తన దేవుని శక్తి వలన కలభావం చెప్పటం, ఐగుప్తు దేశానికి ఏడు సంవత్సరాల తర్వాత రాబోయే గొప్ప విపత్తు నుండి దేశాన్ని రక్షించే బాధ్యత ఆ హెబ్రీ యువకునికే ఫరో అప్పగించటం, ఫరో తర్వాత ఫరో అంతటివానిగా గౌరవించటం మొదలగు విశేషాలు కథల కథలుగా చెప్పుకొని, సాయంకాలం ఓను దేవాలయం వద్ద జరిగే ఉత్సవానికి జనం నేల ఈనినట్లుగా పోగయ్యారు. నాలుగువందల మైళ్ళ దూరంలో ఉండే నోపు మహాపట్టణానికి కూడా బీజాశ్వాలపై అంచెగాండ్రను పంపించారు. ఎక్కడ చూసినా జనం. నైలు నదిపై సందు లేకుండా పడవలు, ఓడలు, ప్రయాణం అయి నింపియోపోలీస్ పట్టణం వైపుగా ప్రయాణం చేస్తున్నాయి. సైన్యమంతా తగిన కట్టుబాట్లు చేయటంలో నిమగ్నమై పోయింది.

పది సంవత్సరాల క్రితం మొదటి అమ్నాసెవిక్ పట్టభిషేకం కూడా ఇంత సంబరంగా జరిగినట్లు లేదు. కొన్ని గంటల వ్యవధిలో ఇంత ఎత్తున సన్నాహాలు సిద్ధం చెయ్యటంలో రాజదేహ సంరక్షక సేనాధిపతి పోతీఫరుకి, యోసేపు పైనగల అత్యంత అనురాగం కారణం అని వేరే చెప్పనవసరం లేదు. ఆ రాత్రి మొదలయ్యే ఉత్సవాలు నాల్గవ రోజు రాత్రి వరకు కొనసాగుతాయి అని ప్రకటించబడింది. దేశంలో అన్ని దేవాలయాలు అలంకరించి, పూజలు చేస్తారు అని ప్రకటించబడింది. ప్రజలకైతే ఈ హెబ్రీ యువకుడు ఎవరు? ఎక్కడి నుండి వచ్చాడో పూర్తిగా వివరాలు తెలియవు. రకరకాల కథలు అప్పుడే ప్రజలలో వ్యాపించిపోయాయి. కొందరు ఇతను మహా విద్వాంసి అని, కొందరు మహా యుద్ధ శూరుడని, కొందరు గొప్ప యోగవిద్యలు కలవాడని మనిషి యొక్కహృదయంలో ఉండే అత్యంత సున్నితమైన రహస్యాలు కూడా చెప్పగలవాడని చెప్పుకోవటం ప్రారంభమయ్యింది.

ఇప్పటికి రెండు సంవత్సరాల క్రితం ఆసెనతు విన్న సంగతులు ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చివేశాయి. ఏదో మంత్ర శక్తివలన యవ్వనం పోగొట్టుకొని వృద్ధాప్యం అనుభవించవలసి వచ్చిన రాజకుమార్తెలాగా అయిపోయింది. రెండు సంవత్సరాల క్రితం రాజుగారి పుట్టినరోజు వేడుకల్లో మూడోరోజుసాయంత్రంతనయింటికి వచ్చిన పానదాయకుల అధిపతి భార్య చెప్పిన విషయాలు ఆమె ఈ రోజున కూడా తనతో చెప్తున్నంత యధార్థంగా భావించింది. తను వాటిని నమ్మలేకపోయినా, నమ్మమంటూ తనవెంట పడుతున్నాయి.

ఫరో పానదాయకుల అధిపతిని, భక్ష్యకారులు అధిపతిని చెరసాలలో నుండి పిలిపించటానికి ముందు మూడు రోజుల క్రితం చెరసాలలో యోసేపు అనేవ్యక్తి పానదాయకుల అధిపతితో ఆసెనతు విషయం మాట్లాడినట్లు చెప్పింది. పానదాయకుడు చెరలో నుండి బయటికి వచ్చే లోపల యోసేపుతో ఎన్నిసార్లు, యాజకునితో కాని, మరి ఆ యింటి వారితోకాని, ఏమైనా చెప్పాలా? అని అడిగినా, తనకు ఏమి అవసరం లేదని, కాకపోతే, ఆసెనతుకి, తన సంగతి అంతా తెలుసునని, ఆసెనతు పేరు చెప్పేటప్పుడు, యోసేపు కోపంగా అక్కడ నుండి లేచి వెళ్ళిపోయాడని చెప్పింది.

ఆ రోజు వరకు యోసేపు రూపాన్ని జాగ్రత్తగా తన హృదయంలో భద్రం చేసుకుంది. ఆసెనతు పానదాయకుడు ఎంత అడిగినా, తనకు చెప్పటానికి యోసేపు దగ్గర ఒక్క

మాటైనా లేకుండా పోయింది అని తెలుసుకొనినప్పుడు తను ఇన్ని సంవత్సరాలు తన హృదయంలో స్థాపించి ఉంచుకున్న యోసేపు విగ్రహం తన హృదయం పగిలేలా కొట్టినట్లుగా భావించింది. ఒక్కమాట ఆసెనతుని అడిగానని చెప్తే ఆ ఒక్క మాట తను జీవించటానికి జీవము ఇచ్చేది. ఆ విషయం తను ఎవరికి చెప్పలేదు, సలహా అడుగలేదు. తను ఐగుప్తీయురాలు, విగ్రహారాధికురాలు మాత్రమేకాక, ప్రధాన విగ్రహారాధికుని కుమార్తె. యోసేపు, తన హృదయంలో కనబడని దేవుడు, కనబడుతున్నట్లుగా చూసేవాడు. ఆ రోజు తనకు కనబడని దేవునికి భయపడి, కళ్ళ ఎదురుగా తనని కౌగిలించుకొని బలవంతం చేసిన అందాలరాశిని తృణీకరించాడు. అంటే? తను చూడని దేవుని అంతగా ప్రేమించి, విశ్వసిస్తున్నాడు. అతనికి తన తల్లిదండ్రుల మీద కంటే, స్నేహితుల మీద కంటే, ప్రపంచంలో అందరి కంటే కూడా తన దేవుడే మిన్న. చివరికి అతనిని మూగగా ప్రేమిస్తున్నానని తెలిసినా, తన కంటే కూడా దేవుడే అతనికి మిన్న. ఒకవేళ తను వెళ్ళి అతని పాదాల మీద పడి ఇక్కడ నాకు కొంచెం స్థానం ఇవ్వు అని ప్రాధేయపడ్డా, కనబడని నా దేవుడు చెప్పలేదే అని అంటాడు. ముమ్మాటికి అంటాడు, ఇలాంటివాడు ఈ ఐగుప్తులోనే కాదు, ఈ ప్రపంచంలోనే ఉండదు అనుకుంది. అటువంటి వానివల్ల ప్రక్క వారికి, ఎవరికి సుఖం ఉండదు, శాంతి ఉండదు. యోసేపును ప్రేమించి నేను తప్పు చేశానా అనిపించింది.

తలకి నూనె పూసుకోవాలంటే, ఎవరి కొరకు? అను కొనేది. కొంచెం మంచి వస్త్రాలు వేసుకోవలసి వచ్చినా, ఎవరి కొరకు? అనుకొనేది. అద్దం చూచి సంవత్సరాలే అయ్యింది. ఆకలి మరీ ఎక్కువగా ఉన్నప్పుడు రెండు ముద్దలు తినగానే విసుకు పుట్టి నీళ్ళు త్రాగి వెళ్లిపోయేది. మొదట్లో తల్లిదండ్రులు అంతగా పట్టించుకోలేదు. కాని రోజులు గడిచేకొలది, నెలలు గడిచేకొలది, ఈ వైరాగ్య కారణమేమిటో తెలుసుకోలేక చాలా బాధపడుతున్నారు. ఎందరో వైద్యులు వచ్చి చూసి ఆమె ఆరోగ్యంగానే ఉంది అని అన్నారు. వివాహం చెయ్యాలనుకున్నారు. వివాహం సంగతి ఎత్తిన వెంటనే పిచ్చిపట్టినట్టుగా ప్రవర్తించి, భోజనం చేయటం పూర్తిగా మానివేసింది. అందువల్ల ఆ ప్రస్తావన ఎప్పుడూ తీసుకొని రాలేదు. బయటి ప్రపంచాన్ని పూర్తిగా మరచిపోయింది. తల్లిదండ్రులతో కాని, ఇంట్లో ఎవ్వరి తోనూ, తానుగా మాట్లాడటం మానివేసింది. వాళ్ళుగా పలకరిస్తే సాధ్యమైనంత తక్కువగా, సౌమ్యంగా, ప్రేమగా జవాబు ఇచ్చేది. ఆమె జవాబు విని తల్లిదండ్రుల హృదయం పగిలిపోయేది. తన ప్రవర్తన తనకు వెక్కసంగా అనిపించేది. తల్లిదండ్రులు తన వలన ఎంత తల్లడిల్లిపోతున్నారో అర్థ మవుతున్నా, తను అశక్తురాలైపోయింది. రెండు మూడుసార్లు అక్షాపు ఇంటికివస్తే, అసలు అతనిని చూడటానికి కూడా బయటకు రాలేదు. కొంచెంసేపు నిరీక్షించి అతను వెళ్ళి పోయాడు. తన స్నేహితురాళ్ళు కూడా రెండు మూడుసార్లు ఆమెను కలుసుకోవ టానికి వచ్చినప్పుడు ఆమె ప్రవర్తనను చూసి విసుగెత్తి ఇంకెన్నడూ రాకూడదని నిశ్చయించుకొని కొంత కాలానికి ఆమెను మరచిపోయారు.

**(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**పత్రిక చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్

29

# నా చిత్తానుసారుడు

(దావీదు జీవిత చరిత్ర)

– కొడవటికంటి

పదిరోజుల తర్వాత ఆకీషు నుండి యుద్ధానికి బయలు దేరి రమ్మని వర్తమానము తెచ్చారు. సిక్లగులో వున్న కుటుంబాలకు కావలసిన గ్రాసము బండ్లలో పంపించాడు ఆకీషు.

"సిక్లగు నుండి యోధులు బయలుదేరే ముందు ఇక్కడ కొంతమందిని ఉంచవద్దా?" అన్నాడు ఏలియాబు.

"ఎందుకు?" అన్నాడు దావీదు.

"స్త్రీలు, పిల్లలకి రక్షణ వద్దా" అన్నాడు ఏలియాబు.

"చుట్టు ప్రక్కల వున్న వారిలో ఎక్కువమంది పురుషులను మనవారు హతం చేశారు కదా! అది కాక కొంత మందిని ఇక్కడ ఉంచితే మిగిలిన వారికి ఇష్టం వుండదు" అన్నాడు దావీదు.

ఏలియాబు ఇంక ఏమి మాట్లాడలేదు.

ఒకరోజు ప్రయాణం తర్వాత గాతు చేరుకున్నారు. గాజా నుండి సైన్యం వచ్చేంత వరకు గాతులో ఉండి గాజా వారితో కలసి ఎక్రోను చేరారు. తర్వాత అష్డోదు వారు కలసి ఆఫెకులో ఫిలిష్తీయుల అయిదుగురు సర్దారులు వారి సైన్యములతో కలిశారు.

అందరిలో అష్డోదు రాజు పెద్దగా వ్యవహరిస్తున్నాడు. సర్దారులందరు ఉన్నప్పుడు "ముందు మెగిద్దో వెళ్ళి అక్కడ నుండి షూనేములో వేచి ఉండాలి" అని చెప్పాడు.

"మెగిద్దోలో ఎందుకు?" అన్నాడు గాజా రాజు.

"ఎందుకంటే సౌలు నీరు సమృద్ధి ఉన్న ఎన్‌హారెదు దగ్గర దిగియున్నాడు. మనము సమరయ మీదుగా సౌలును తాకవచ్చును. కాని గిల్బోవ ఎక్కి అవతలకి దిగటం కష్టం. కనుక మెగిద్దో మీదుగా షూనేము వస్తే యెజ్రెయేలు మైదానంలో కలుసుకోవచ్చు. అయిదు సైన్యములను కలిపి నూరేసిమందిగా, వెయ్యేసిమందిగా వేరు చెయ్యండి" అంటూ గుఱ్ఱముల మీద సైన్యము చివరికి వచ్చేటప్పటికి గాతు రాజు అతనిని పలకరించి ఇంకొంచెం పోతే దావీదు అతని అనుచరులు కనబడ్డారు. ముందు వారు గాతు సైన్యం అనుకున్నా ముఖాలు చూస్తే హెబ్రీయులు. ఆకీషును పిలిచి "ఈ హెబ్రీయులు ఏల రావలెను?" అన్నాడు.

"ఇన్ని రోజులు సంవత్సరంపైగా నా యొద్ద ఉన్న ఇశ్రాయేలు రాజగు సౌలునకు సేవకుడగు దావీదు ఇతడే కాదా? ఇతను నా యొద్ద చేరిన నాటినుండి నేటివరకు ఇతని యందు తప్పేమియు నాకు కనబడలేదు" అన్నాడు ఆకీషు.

గాజా రాజుకు చాలా కోపం వచ్చింది. అష్డోదు రాజు కూడా కలిసాడు. ఈ మనుష్యుని నీవు నిర్ణయించిన స్థలమునకు తిరిగి పోనిమ్ము. మనతో కలసి యుద్ధానికి రాకూడదు. యుద్ధమందు అతడు మనకు విరోధియవునేమో. దేనిచేత అతడు తన యజమానునితో సమాధానపడును? మనవారి తలలు ఛేదించి తీసుకొని పోవుటచేతనే గదా. తన యజమానునితో సమాధానపడును" అన్నాడు అష్డోదు రాజు.

"సౌలు వేలకొలదిగాను, దావీదు పదివేల కొలదిగాను హతము చేసిరని వారు నాట్యమాడుచు గాన ప్రతిగానము చేయుచు పాడిన దావీదు ఇతడే కాడా!" అన్నారు.

ఆకీషు దావీదును ప్రక్కకు తీసుకొని వెళ్ళి విచారంగా, "యెహోవా జీవముతోడు నీవు నిజముగా యథార్థపరుడవై యున్నావు. దండులో నీవు నాతో కూడా సంచరించుట నా దృష్టికి అనుకూలమే. నీవు నా యొద్దకు వచ్చిన దినము నుండి నేటివరకు నీయందు ఏ దోషమును నాకు కనబడ లేదు గాని సర్దారులు నీయందు ఇష్టము లేకయున్నారు. ఫిలిష్తీయుల సర్దారుల దృష్టికి ప్రతికూలమైన దానిచేయకుండునట్లు నీవు తిరిగి నీ స్థలమునకు సుఖముగా వెళ్ళుము" అన్నాడు ఆకీషు రాజు.

దేవుడు ఈ విధంగా తనకు మేలు చేసినందుకు హృదయంలో ఆయనకు కృతజ్ఞతలు చెల్లించాడు. అయినా తన మనోభావాలు కనబడనీయకుండా, యుద్ధమునకు

రానీయనందుకు నిరాశ చెందిన వానివలె విచారముగా, "నేనేమి చేసితిని? నా యేలినవాడవగు రాజా! నీ శత్రువులతో యుద్ధము చేయుటకై నేను రాకుండునట్లు నీ యొద్దకు వచ్చిన దినము నుండి నేటి వరకు నీ దాసుడనైన నా యందు తప్పేమి కనబడినది" అన్నాడు దావీదు.

"దైవదూతవలె నీవు నా దృష్టికి కనబడుచున్నావని నేనెరుగుదును. గాని ఫిలిష్తీయుల సర్దారులు ఇతరులు మనతో కూడా యుద్ధమునకు రాకూడదని చెప్పుచున్నారు. కాబట్టి ఉదయమున నీవును నీతో కూడా వచ్చిన నీ యజమానుని సేవకులును త్వరగా లేవవలెను. ఉదయమున లేచి తెల్లవారగనే బయలుదేరిపోవలెను" అని చెప్పి దండులోనికి వెళ్ళిపోయాడు ఆకీషు రాజు.

దావీదు హృదయం ఆనందంతో పొంగిపోయింది. తన వారందరికి ఈ సంగతి చెప్పాడు. ఉదయాన్నే సంతోషంగా బయలుదేరారు. ఇంక మూడు రోజులలో తమ కుటుంబాలను కలుసుకోవచ్చని.

విశ్రాంతిలేని ప్రయాణం, రానుపోను ఆరురోజుల ప్రయాణం తర్వాత సిక్లగు పొలిమేరల వచ్చేటప్పటికి సిక్లగు తగలబడి ఉండటం చూసి అందరి గుండెలు పగిలిపోయాయి. కాలిపోయిన ఇండ్ల ఎదురుగా కూర్చోని చెరగొని పోబడ్డ తమ కుమారులు, కుమార్తెలు భార్యల విషయమై ఏడ్వటం ప్రారంభించారు. ప్రతి ఒక్క యోధుడు తమ భార్యల విషయం ఎలుగెత్తి, గుండెలు బాదుకుంటు పసిబిడ్డలవలె ఏడుస్తుంటే ఓదార్చే వారు లేక అలసిపోయారు. ఇంక ఏడ్వటానికి శక్తిలేక కుప్పకూలిపోయారు. దావీదు కూడా వారిలో ఒకనిగా ఏడ్చాడు.

దావీదు హృదయం కృంగిపోతుంది. తన భార్యలు అహీనోయము, అబీగయీలు పసివారైన ఇద్దరు కుమారులు. తనను నమ్మి తనతో కష్టసుఖాలు పంచుకున్న యోధుల భార్యాపిల్లలును చెరగొని పోవుట అనే విషయం తాను ఊహించలేదు. ఏలియాబు స్త్రీలకు పిల్లలకు రక్షణగా కొందరిని ఉంచుదామని చెప్పినా తాను ఆ మాటలను నిర్లక్ష్యం చేసినందుకు సిగ్గుపడుతున్నాడు.

ఆ రోజంతా రాత్రంతా ఏడ్చారు. ఉదయాన్నే తెల్లవారుతుండగా తన అనుచరులలో వందమంది గుంపుగా కోపంగా దూరంగా మాట్లాడుకోవటం చూచాడు. అబ్యాతారు వారి ప్రక్కగా తన యొద్దకు వచ్చాడు అతని ముఖం కోపంతో ఉంది. "వాళ్ళు నిన్ను రాళ్ళు రువ్వి చంపాలని ఆలోచిస్తున్నారు" అన్నాడు. దావీదు కొంచెం ఆలోచనలో పడ్డాడు. దావీదు ముఖం ప్రశాంతంగా ఉండటం చూచి ఆశ్చర్యపోయాడు అబ్యాతారు.

అబ్యాతారుతో "ఏఫోదును తీసుకొనిరా" అని సమాధానంగా చెప్పాడు.

అబ్యాతారు తన సంచిలో నుండి ఏఫోదు చేత పట్టుకొని ప్రక్కనే ఉన్న పెద్ద చెట్టు మొదట్లో నిలుచుండి అది ధరించాడు. ఇంతలో దావీదును రాళ్ళు రువ్వి చంపాలనుకున్నవారు దావీదు వైపుగా వస్తున్నారు. నిలబడి చేతులు జోడించిన అబ్యాతారు ఎదుట మోకరించి ఉన్న దావీదును చూసినప్పుడు వారి కోపం పూర్తిగా పోయి, ఒకరకమైన భయం వారిని ఆవరించింది. తప్పు చేసిన వారివలె మెల్లగా నడుస్తూ దగ్గరకు వస్తున్నారు. **(సశేషం)**

## గమనిక

క్రైస్తవ కథలు, సాక్ష్యాలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.

## సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

# స్వబుద్ధిని ఆధారం చేసుకోవద్దు

“నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మక ముంచుము” (సామెతలు 3:5). ఈ భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరూ వారికి ఊహ తెలిసిన తర్వాత నుండి స్వంతంగా ఆలోచించటం ప్రారంభిస్తారు. ప్రతి ఒక్కరి జీవితాలను నడిపించేది వారి ఆలోచనా విధానమే. వారు స్వతహాగా ఆలోచించటం ప్రారంభించడం మొదలుపెట్టినప్పటి నుండి వారి జీవితం ప్రారంభమవుతుంది. తినే విషయంలో, బట్టలు ధరించే విషయంలో, చదువు విషయంలో, వివాహం విషయంలో ఎవరికి వారు వారి మనస్సు చెప్పినట్లు వింటారు. అది మంచే కానీ, చెడే కానీ స్వంత నిర్ణయాలు తీసుకోడానికే మొగ్గు చూపుతారు. వారు తీసుకొనే నిర్ణయాల ఫలితంగా వచ్చే దుష్పరిణామాలను వారే అనుభవించాల్సి ఉంటుంది. ఎవరికైనా, ‘అయ్యో, నేను తప్పు చేశానే’, ‘అయ్యో నేను అలా చేసి ఉండాల్సింది కాదు’ అన్న భావన కలిగినప్పుడు అది వారు తీసుకున్న స్వంత నిర్ణయాన్నిబట్టి కలిగే ఫలితమే. ఎవరికి వారు వారి మీద ఉండే అపారమైన నమ్మకం వారిని స్వంత నిర్ణయాలు తీసుకొనేలా చేస్తుంది. మన చుట్టూ ఈ లోకానుసారమైన జీవితం జీవించే అన్యజనుల ప్రభావం మనల్ని దేవుని మీద ఆధారపడకుండా అడ్డుకుంటుంది.

ఈ భూమి మీద పుట్టిన మనుష్యులందరిలో గొప్ప వ్యక్తి, మహా జ్ఞానియైన సొలొమోను దేవునికి దూరమై నాశనం అవ్వడానికి కారణం తన స్వబుద్ధిని ఆధారం చేసుకోవడమే. దేవుని మీద ఆధారపడకుండా తన సంతోషంకోసం, సుఖం కోసం స్వంత నిర్ణయాలు తీసుకోవడం వలన దేవుడు ఆయనకిచ్చిన జ్ఞానము నిరర్థకమయ్యింది. దేవుడు తనకు ఇచ్చిన జ్ఞానమునుబట్టి దేవునికి ఇష్టమైన జీవితం జీవించకుండా తన ఇష్టానుసారమైన జీవితం జీవించడం వలన దేవుడు అతనిని తృణీకరించాడు. ఇశ్రాయేలీయులు దేవుని నడిపింపును కాకుండా, అన్యజనులవలె తమను నడిపించడానికి ఒక రాజు కావాలని కోరుకోవడం వారి స్వబుద్ధిని ఆధారం చేసుకోవడమే. తద్వారా వారు తమ నాశనాన్ని వారే కొని తెచ్చుకున్నారు. దేవుడు మనకి ఇచ్చిన తెలివితేటలు, జ్ఞానమునుబట్టి మనల్ని మనం హెచ్చించుకొని దేవున్ని లెక్కచేయడం లేదు. మన జీవితాలలో దేవునికి చోటివ్వకుండా మన స్వబుద్ధి మీద ఆధారపడటం ఎప్పుడూ మంచి ఫలితాలను ఇవ్వదు. ఎందుకంటే మన స్వబుద్ధితో, స్వంత ఆలోచనతో తీసుకొనే నిర్ణయాలు మనకు కరెక్ట్‌గానే అనిపిస్తాయి. కాని చివరకు అవి మనల్ని ఇబ్బందులలోకి నెట్టివేస్తాయి. *“ఒకని మార్గము వాని దృష్టికి యథార్థముగా కనబడును అయినను తుదకు అది మరణమునకు చేరును” (సామెతలు 16:25).*

మన జీవితంలో దేవుని చిత్తానికి చోటివ్వకుండా మన స్వంత తెలివితేటలు, జ్ఞానాన్నిబట్టి నిర్ణయం తీసుకోవడం వలన దేవుడు మనపట్ల కలిగియున్న ప్రణాళిక నెరవేరకుండా పోతుంది. జగత్తు పునాది వేయబడక మునుపే మనల్ని ప్రేమించి మనపట్ల ఆయనకున్న ప్రణాళికని మనకై మనమే అడ్డుకున్నట్లు అవుతుంది. దేవుని ప్రణాళిక ప్రకారం ఈ భూమి మీదకు పంపించబడిన మనము దేవుని చిత్తప్రకారం నడవకుండా ఉండటానికి అనేకమైన తంత్రములు మన ముందు ఉంచుతుంది కాబట్టి మనం ఎంత తెలివితేటలు, జ్ఞానము కలిగినవారమైనా పూర్ణ హృదయముతో దేవున్ని నమ్మి ఆయన మీద ఆధారపడి, మన ప్రతి పనిలోను, ప్రతి కదలికలోను, ప్రతి ఆలోచనలోను దేవుని నడిపింపును కోరుకుందాము. దేవుడు నడిపించే జీవితాలు సరైన మార్గంలో ఉంటాయి. కాబట్టి, ఈ భూమి మీద జీవించే తాత్కాలికమైన జీవితాన్ని నీ స్వబుద్ధిని ఆధారం చేసుకోకుండా నీ జీవిత కాలమంతా దేవుడు నిన్ను నడిపించాలని కోరుకో. నేడే నిర్ణయం తీసుకోవడానికి నీవు సిద్ధమా?



# కోటి విద్యలు ‘కోటి’ కొరకే



‘కోటి విద్యలు కూటి కొరకే’ అనేది ఈ లోక సామెత. కోటి విద్యల్లో ఏదో ఒక విద్య ద్వారా కూడు సంపాదించుకోవచ్చుననేది ఈ సామెత అర్థం కావొచ్చు. కేవలం కూటి కోసం కోటి విద్యలు ఎవరూ నేర్చుకోరు. కూలి పని చేసుకున్నా, అడుక్కున్నా కూడా కూడు దొరుకుతుంది. కూలి పని చేసుకోవడం, అడుక్కోవడం కూడా ఒక విద్య అయితే, వారి విద్య కేవలం కూటి కోసమే కాకుండా డబ్బు కూడబెట్టుకోవడమే ధ్యేయం అవుతుంది. చాలామంది కూలి చేసి, అడుక్కుని సంపాదించిన డబ్బుని, కూడు తినకుండా దాచుకుంటుంటారు. కోటీశ్వరులు కాలేకపోయినా, కోటీశ్వరులు కావాలన్న ఆశతోనే డబ్బు దాచుకుంటారు. మనకు ఊహ తెలిసినప్పటి నుండి దేవుని కంటే ముందుగా మనకు తెలిసేది డబ్బే. ఏది కావాలన్నా, ఏమి చేయాలన్నా డబ్బు అవసరం కాబట్టి డబ్బనేది మన నరనరాన జీర్ణించుకుపోయి ఉంటుంది. మనం చనిపోయేదాకా డబ్బు అవసరమవుతూనే ఉంటుంది. అలాంటప్పుడు డబ్బు సంపా దించుకోక తప్పదు కదా! ఇందు గలదు అందులేదు అనడానికి లేకుండా సమస్తాన్ని డబ్బు ఆక్రమించేసింది. ఈ లోకమంతా డబ్బుతో నిండి, డబ్బే సర్వస్వం అయినప్పుడు దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు? మనుష్యులు దేవుని దగ్గరకు ఎందుకు, ఏమి ఆశించి వెళ్తున్నారు? డబ్బు కోసం జీవిస్తూ, డబ్బుని ప్రేమిస్తూ మళ్ళీ దేవుని దగ్గరకు వెళ్తున్నామంటే దేవున్ని మోసం చేసినట్లు కాదా? *‘ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు’ (మత్తయి 6:24).* యేసుదాసు, ప్రభుదాసు, దేవదాసు అని పేరుకే దేవుని దాసులుగా ఉండేవాళ్ళే అందరు. నిజానికి ధనదాసులు, డబ్బుదాసులుగానే జీవిస్తుంటారు. ఎక్కడో ఒకటి అరా తప్ప, ఎవరు ఎవరినీ బలవంతంగా చెడువ్యసనాలకి బానిసలుగా చెయ్యలేరు. ఎవరికి వారే మందు, డ్రగ్స్, వ్యభిచారం, జూదంలాంటి చెడు వ్యసనాలు అలవాటు చేసుకొని దానికి బానిసలైపోతారు. అది వారిని చంపేస్తుందని తెలిసినప్పటికీ దానినుండి బయటపడలేరు. డ్రగ్స్ అలవాటు పడినవాళ్లు అవి దొరకకపోతే చనిపోవడానికి సిద్ధపడేంతగా వారి నరాల్లో శరీరంలో కలిసిపోతుంది. ఈ డబ్బు అనేది ఈ చెడ్డ వ్యసనాలకంటే ఘోరమైన వ్యసనం. దీనినుండి బయట పడటం ఎవరితరం కాదు. ఎందుకంటే పైన చెప్పినవి చెడువ్యసనాలని అందరికీ తెలుసు కాబట్టి వాటి జోలికి వెళ్ళవద్దని చెప్తారు. మరి ఈ డబ్బు అనే వ్యసనానికి దూరంగా ఉండమని చెప్పేవాళ్ళు ఎవరైనా ఉంటారా? ఈ డబ్బు అనే వ్యసనానికి బానిసలైన వారిమధ్యలో జీవించేటప్పుడు ఈ వ్యసనాన్నుండి మనల్ని రక్షించేవాళ్ళే ఉండరు. కోటి విద్యలు కూటి కోసమే అనేది నిజమైతే, ఆ కూడు లేకుండా కూడా బ్రతకవచ్చు. *‘మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించును’ (మత్తయి 4:4).* దేవుడుంటే ఆహారమే అవసరం లేని ఈ జీవితానికి ఆహారం సంపాదించుకోడానికి ప్రారంభమయ్యే డబ్బు సంపాదన వ్యసనంగా మారి మన జీవితాలని నాశనం చేసే వరకు తీసుకెళ్తుంది. ఈ నాశనం నుండి మనం తప్పించుకోవాలంటే మనం సిరికి కాకుండా దేవునికి మాత్రమే దాసులుగా ఉండాలి.

**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

# మధ్యకాలము

మైత్రిడేటస్ క్రీ.పూ. 141లో థెమెత్రియస్‌ను తొలగించి అతనిని బంధీగా తీసుకొని అతనికి తన కుమార్తెయైన రొదగునాని వివాహమునకు ఇచ్చెను. అందువలన థెమెత్రియస్ భార్య యగు క్లియోపాత్ర కోపముతో సెల్యూషియాలో ఉండిపోయి తనకు తానుగా మరియు రాజ్యమును ఆమె అన్నయైన అంతియోకస్‌కు సమర్పించుకొనెను. క్రీ.పూ. 139 సం॥లో క్రేతునందు ఆమె ఆహ్వానమును అంగీకరించి సిరియా మీద నౌకాదళ సైన్యముతో ప్రవేశించి ట్రైఫాన్ ద్వారా తరుమబడిన వారి వలన బలమునొంది టిఫ్రాన్‌ని ఒరోన్‌టెస్‌కు దగ్గర ఉన్న ఎఫామియాకు తరిమి అక్కడ అతనిని పట్టుకొని చంపెను.

ఆ విధంగా అంతియోకయస్ తన తండ్రి సింహాసనమును సంపాదించెను. సింహాసనమదిష్టించిన తర్వాత వివిధములైన ఆధిక్యతలను ఇచ్చెదనని ప్రమాణం చేసి సైమన్ సహాయంతో సింహాసనమును పొందగలిగెను. కాని ఆ తర్వాత అతనికి శత్రువులు ఎవరూ లేకపోవుట చూచి ఆ వాగ్దానములన్ని మరచి పోయెను. మరియు యొప్పె, గాజాలను తిరిగి యివ్వమని కోరెను. మరియు వారినుండి వెయ్యి తలాంతులను కోరెను.

దీనికి సమ్మతించుటకు సైమన్ (సీమోను) నిరాకరించెను. అంతియోకయస్ కొంత సైన్యముతో సైమన్‌ను బలవంతము చేయుటకై సీన్‌డబియన్‌ను పంపెను. సైమన్ ప్రస్తుతం ముసలి వాడై యుండెను గనుక కుమారులైన యూదా, జాన్ హెర్కనాస్ తండ్రిని శ్రద్ధగా చూచుకొనుచుండిరి. వారు సీమోనును పారిపోవునట్లు చేసి శత్రుసైన్యంలో ఎక్కువ భాగాన్ని వెంటాడి చంపిరి.

ఈ సంగతులు జరిగిన తరువాత క్రీ.పూ. 135లో తన అల్లుడైన టోలమీ ద్వారా సైమన్, అతని కుమారులైన యూదా, మత్తియా హత్యగావించబడిరి. ఈ టోలమీని యెరికో ప్రదేశమునకు గవర్నరుగా నియమించినది సైమనే. అయినను యూదయ దేశాన్ని ఏలాలన్న ఆశతో తన మామను, అతని కుమారులను యెరికో పట్టణమునందలి ఒక కోటలో వేడుకలకు రప్పించి వారిని హత్యచేసి, గజరలోనున్న జాన్ హెర్కెనస్‌ను ముట్టడివేయుటకు కొంత సైన్యాన్ని అచ్చటికి పంపెను.

ఈ సంగతి ముందుగా తెలిసికొనిన జాన్ హెర్కెనస్ తనను బంధింప వచ్చిన వారిని చంపి వెంటనే యెరూషలేము వెళ్ళి పట్టణమును, దేవాలన్ని స్వాధీనపరచుకొని, తన తండ్రికి వారసునిగాను, యూదులకు మత గురువుగాను, రాజ్యపాలకునిగాను ప్రకటించుకొన్నాడు. ఈ గందరగోళ పరిస్థితులను అంతియోకస్ తనకు అనుకూలంగా మార్చుకొన దలచి గొప్ప సైన్యంతో యూదయకు తరలివచ్చాడు. హెర్కెనస్‌ను యెరూషలేములో ముట్టడించి అత్యంత కఠినమ్మైన షరతులతో శాంతి సంధికి అతనిని ఒప్పుకొనునట్లు చేసెను. అవేమిటంటే వారు ఎన్నడును ఆయుధములు ధరించరాదు, యెరూషలేమును తిరిగి చక్కచేయరాదు, యూదయ కాక తదితర ప్రాంతములలో నివాసులైన యూదులు కప్పము చెల్లించుటయు యెరికో పట్టణము కట్టుటకు 500 తలాంతుల ధనము చెల్లించుట అను షరతులు విధించెను.

హెర్కెనస్ అంతియోకస్‌తో పార్థియన్ యుద్ధమునకు వెంబడించాల్సి వచ్చింది. ఆ సమయంలో అతడు అన్ని విషయాలు పరిత్యజించిన వాడయ్యాడు. ఆ సంవత్సరాంతంలో అతను తన ఇల్లు చేరాడు. అంతియోకస్ ఆ శీతాకాలమంతా తూర్పున గడపాలని నిశ్చయించుకొని సైన్యంతో తూర్పువైపునకు ప్రయాణం చేసి వారి విడిదిని వేరువేరుగా దూరంగా ఏర్పాటు చేసాడు. ఈ పరిస్థితిని గమనించిన స్వదేశీయులు ఒక రాత్రి జామున నిద్రిస్తున్న వారందరి గొంతులు కోసి చంపేశారు. నాలుగు లక్షల మంది సైనికులున్న సైన్యములు ఈ మానవ వధను గురించి ఇంటికి వార్త తీసికొని రాగల వాడొకడైనను మిగిలి యుండలేదు. హెర్కెనస్ కూడ వధించబడ్డాడు. పార్థియా దేశపు రాజైన ఫ్రార్టిస్ అంతియోకస్ వలన చాలా కష్టాలకు గురై తన యొద్ద బంధీగా ఉన్న థెమెత్రియస్ నికనార్‌ను తన రాజ్యమైన సిరియాను వశపరచుకొనుటకు అచ్చటికి పంపి ఈ బాధనుండి విముక్తుడవ్వాలనుకొన్నాడు. ఇంతలో అంతియోకస్ మరణవార్త విని ఆ ఉద్దేశ్యమును మానుకొని ఆలస్యం లేకుండా తనే ఆ సింహాసనం అధీష్టించాడు.

**(సశేషం)**

సాక్ష్యము

# దాసరి శివప్రసాద్

నా పేరు దాసరి శివప్రసాద్. నేను కాలేజీలో చదివేటప్పుడు ఒంగోలు కొచ్చిన్‌కేఫ్ హోటల్ ఎదురుగా అద్దెకు వుంటున్న నా క్లాస్మేట్ పిరకాల సుబ్బారెడ్డి ఇంటికి తరచుగా వెళ్తుండేవాడిని.

ఆ యింటి దగ్గర్లో ఉంటున్న దాసరి రవణమ్మ అనే ఆమెతో పరిచయం ఏర్పడింది. ఆమె పాల వ్యాపారం, వడ్డీ వ్యాపారం చేస్తూ తనకున్న ఇళ్లను అద్దెకు ఇచ్చి డబ్బు సంపాదించేది. ఆమెకు నలుగురు పిల్లలు. ఆమెతో మాట్లాడాలంటేనే జనం భయపడేవారు. ఒకరోజు నేను సుబ్బారెడ్డి అన్నగారైన సుబ్బరామిరెడ్డిగారితో పనివుండి వాళ్ళింటికి వెళ్లాను. అప్పుడు రవణమ్మ తన ఇంట్లో కూర్చుని ఏడుస్తూ ఉంది. ఆమె ఒక కేసు విషయంలో కోర్టుకు వెళ్లినప్పుడు తన రెండవ అల్లుడు వెంకటేశ్వర్లు ఇంట్లో వున్న 30 సవర్ల బంగారు, 5వేలు డబ్బు దొంగతనంగా తీసికొని ఎటో వెళ్ళిపోయాడు. ఆ బంగారంలో ఎక్కువభాగం జనాలు తన దగ్గర కుదువ పెట్టినవి. ఇప్పుడు ఆ బంగారం ఎక్కడ తేవాలి అని ఆమె ఏడుస్తుంటే నేను కొంత ఓదార్చి బంగారం దొరకక పోయినా, దేవున్ని ప్రార్ధన చేసుకోమ్మా. మనసు కుదుటపడుతుంది అని చెప్పాను.

ఆమె మా తండ్రిగారైన కొడవటికంటి కృపాదానం గారిచే బాప్తిస్మం తీసుకుందని తెలిసింది. ఒకరోజు ఆమె వాళ్లింట్లో ప్రార్ధన కూటానికి పిలిస్తే వెళ్లాను. ఆమె కుటుంబం యేసునందు రక్షణ పొందినదని తెలుసుకున్నాను. తర్వాత ఆమె మరణించింది. ఆమె మామిడిపాలెంలోని సమాధుల తోటలో భూస్థాపితం చేయబడింది. ఆమె సాక్ష్యము వ్రాయాలని వారి పెద్ద కుమారుడు, సంతోష్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ ప్రొప్రయిటర్ దగ్గరకు వెళ్లాను. ఆయన ఈ విధంగా చెప్పాడు.

ఒంగోలులోని చావలివారి కార్ఖానాలో టింకరుగా పనిచేస్తున్న సుబ్బయ్యగారి ప్రధమ పుత్రిక వెంకటరవణమ్మ. ఆమె 10వ యేట మేనమామ దాసరి వెంకటేశ్వర్లుకు ఇచ్చి వివాహము చేశారు. వీరు కళావంతులు. వారికి ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. వీరు విగ్రహారాధికులు. పెద్ద కుమార్తె మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగము. రెండవ కుమార్తె భర్త మార్కెట్లో వ్యాపారము.

పశువుల కుడితి విషయంలో పొరుగువారితో వచ్చిన తగాదా కోర్టు వరకు వెళ్లింది. ఒకరోజు ఆమె కోర్టుకు వెళ్లి వచ్చేటప్పటికి ఇంట్లో దొంగతనం జరిగి డబ్బు, బంగారం పోయింది. అప్పుడు మీరు వచ్చి యేసుప్రభువును గురించి, మనసు నెమ్మది గురించి చెప్పారు. అప్పటి వరకు క్రైస్తవులంటే (మాలమాదిగలు)ఆమెకు చాల చిన్నచూపు. నేను క్రైస్తవులతో స్నేహం చేస్తున్నానని నన్ను తిట్టేది. వాళ్ల ఇళ్లకు వెళ్ళి వస్తే, స్నానం చేసి ఇంట్లోకి రమ్మనేది.

మీరు వాక్యము చెప్పిన తర్వాత మీ తల్లిదండ్రులైన హన్నమ్మ, కృపాదానంగార్లు అప్పుడప్పుడు వచ్చి వాక్యము చెప్పేవారు. గొడుగుపాలెం నుండి అనంతశెట్టి ఆదెమ్మగారు సీతమ్మ అనే రెడ్డి కులస్తుల ఆమెను మా యింటికి తీసికొని వచ్చింది. ఆమెను మా యింట్లో వుంచుకొని యేసును గురించి చెప్పించుకొనేది. పాస్టర్లు ఇంటికి వస్తే నేను మా అమ్మతో తగవులాడేవాడిని, కృపాదానంగారికి మా తమ్ముడంటే ప్రేమ. ప్రతి పండుగకు క్రొత్త బట్టలు కొనిచ్చేవాడు. ఇంట్లో బంగారం దొంగిలించిన మా చిన్నబావ వెంకటేశ్వర్లు డబ్బంతా అయిపోయిన తర్వాత చాలా బాధలు పడ్డాడు. తర్వాత గుంటూరులో పోలీసు ఉద్యోగంలో చేరాడు. మా అక్క లక్ష్మిరాజ్యం కూడ ప్రభువును నమ్ముకుంది. మా అమ్మకి కృపాదానంగారు బాప్తిస్మం ఇచ్చాడు. మా అమ్మ పూర్తిగా మారి పోయింది. ఎవరితో తగాదాలు లేవు. అందరికీ సహాయం చేసేది. మా చుట్టుప్రక్కల నివసించే సీతమ్మ, నాగమ్మ, ముత్యాలు, వీరమ్మ, సరోజనమ్మ, మా పిన్ని, ఆమె ముగ్గురు కుమార్తెలు దాదాపు పదిమంది యేసుప్రభువును

నమ్ముకున్నారు. వీరంతా బాప్తిస్మము తీసుకున్నారు. మా అమ్మ స్వయంగా సేవచేయటం ప్రారంభించింది. మా యింటి ప్రక్కన అద్దెకు వున్న పెరియస్వామి వ్యాపారస్తుడు. నిరంతరం విగ్రహారాధన చేసేవాడు. ఆయన కూడ యేసును తన రక్షకు నిగా అంగీకరించి బాప్తిస్మము తీసికొన్నాడు. నా తమ్ముడు కోటేశ్వరరావు తన 13వ యేటనే ప్రభువును నమ్ముకొని ప్రార్థన కొండకు వెళ్లి ప్రార్థన చేసుకొనేవాడు. బి.ఎ. చదివిన తర్వాత డబ్బులు లేక చదువు ఆపేశాడు.

నేను సినిమాలు చూస్తూ, షికార్లు చేసూ తిరిగేవాడిని. మా అమ్మ ప్రభువును నమ్ముకొన్న వారింటినుండి నాకు భార్యను తేవాలని పర్చూరు దగ్గర ఉప్పుటూరు కోటేశ్వరరావు గారి ఆఖరి మరదలు లక్ష్మిదేవితో వివాహం చేసింది. తర్వాత మా తమ్ముడు కోటేశ్వరరావును మీరట్‌లో ఎమ్మెస్సీ చదవ టానికి పంపించి, నెలకు 600లు పంపించేవాడిని. నాకు కొందరు దగ్గర బంధువుల ద్వారా త్రాగుడు అలవాటైంది. నేను ఎంత త్రాగినా గొడవ చేసేవాడని కాదు గనుక అది చాలాకాలం సాగింది. మాఅమ్మ, నా భార్య, తమ్ముడు అందరూ నా కొరకు ప్రార్థన చేసేవాళ్లు. మా అమ్మ వయస్సు పెరిగే కొద్ది అనేకమందిని దేవుని వద్దకు నడిపించింది. ఆమె జీవితంలో వచ్చిన మార్పు చూసి మా బంధువు లనేకులు ప్రభువును విశ్వసించారు. మా అమ్మకి బి.పి., షుగర్ వ్యాధులున్నాయి. తర్వాత ఆమె ప్రభువు సన్నిధికి చేరింది.

నేను ఎక్కువగా త్రాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడి పోయే వాడిని ఎవరో ఒకరు రిక్షాలో ఇంటికి చేర్చేవాళ్లు, త్రాగుడుకోసం ప్రెస్ కటింగ్ మిషన్ కూడా అమ్మేశాను. నేను ఎక్కువకాలం బ్రతకనని తెలుసు. నా దగ్గర డబ్బు లేదు. నా స్నేహితులంతా దూరమయ్యారు. త్రాగుడు వలన నాకు నోటివెంట రక్తము పడేది. నాకు బ్రతకాలని లేదు. కష్టాలలో మా అమ్మ యేసుప్రభువును ఎలా ప్రార్థించిందో నాకు తెలుసు. నేను ప్రార్థన చేసుకోవడం ప్రారంభించాను.

నేను, నా భార్య బాప్తిస్మం తీసుకోవాలనుకున్నాము. నేను మారిన తర్వాత బాప్తిస్మము తీసికొందాము అనింది నా భార్య. కొంతకాలం తర్వాత నేను, నా భార్య బాప్తిస్మము తీసికొన్నాము. అయినా త్రాగుడు మానలేదు. చాలా డబ్బు త్రాగుడు కొరకు ఖర్చు చేశాను. అప్పుడప్పుడు విరక్తి చెంది త్రాగుడు మానేసినా మళ్లీ మొదలు పెట్టేవాడిని.

చివరికి ఒకరోజు ప్రభువుకి ప్రార్థన చేసికొన్నాను, వారం రోజుల్లో నేను త్రాగుడు మానాలని లేదా చని పోవాలని. వారం తర్వాత కృష్ణానదిలో దూకి చనిపోవాలని విజయవాడ రైలు ఎక్కాను. నేను ప్రార్థిస్తున్నప్పుడు నాకు అనిపించింది నేను ఎలాగైనా ఈ శోధనని జయించాలని. తిరిగి ఒంగోలు వచ్చి ఉదయం పెద్ద చర్చికి వెళ్లి ప్రార్థన చేసుకొన్న తర్వాత ప్రార్థన కొండ ఎక్కి ప్రార్థన చేసికొన్నాను. అప్పటి నుండి యేసుప్రభువు నా వ్యసనాలన్నీ తీసివేశాడు. చాలామంది దేవుని బిడ్డలు మా కుటుంబం దర్శించి ప్రార్థన చేస్తుంటారు. మేము ప్రభువులో ఎదుగుతున్నాము. దేవునికి స్తోత్రములు.


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములుఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి... www.onlinetelugubible.net**

**www.onlinetelugubible.net**

## కొడవటికంటిగారి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | రూ. 40 |
| 2. | జప్పత్వనేహ | రూ. 250 |
| 3. | అపొస్తలుడు | రూ. 250 |
| 4. | నా చిత్తానుసారుడు | రూ. 250 |
| 5. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |
| 6. | విశ్వాసంలో ఓ మెట్టు | రూ. 60 |
| 7. | విశ్వాసంలో మరో మెట్టు | రూ. 65 |
| 8. | తోటలో పనివాడు | రూ. 20 |
| 9. | గోత్రకర్త (యాకోబు) | రూ. 50 |
| 10. | నా కుటుంబము | రూ. 25 |
| 11. | నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | రూ. 50 |
| 12. | నా కుమారి (రూతు) | రూ. 60 |
| 13. | నా స్నేహితుడు | రూ. 50 |
| 14. | అంత్యదినములలోని యధార్థ ప్రవక్త | రూ. 50 |
| 15. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | రూ. 65 |
| 16. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | రూ. 65 |
| 17. | ప్రయాణంలో ఓ మజిలి | రూ. 65 |
| 18. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | రూ. 65 |
| 19. | సువార్తలలోని యేసుకథ | రూ. 75 |
| 20. | యేసుకథ రెండవ భాగం | రూ. 75 |
| 21. | యేసుకథ మూడవ భాగం | రూ. 75 |
| 22. | జీవనమంతయు | రూ. 40 |
| 23. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | రూ. 65 |
| 24. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | రూ. 65 |
| 25. | ఓ చినుకునవుతా... | రూ. 30 |
| 26. | గుంట నుండి మింటికి | రూ. 50 |
| 27. | విశ్వాసము విజయము-1 | రూ. 70 |
| 28. | విశ్వాసము విజయము-2 | రూ. 70 |
| 29. | విశ్వాసము విజయము-3 | రూ. 70 |
| 30. | హదస్సా | రూ. 70 |

## సండేస్కూల్/ V.B.S. బుక్స్ & గేమ్స్

| | |
|---|---|
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-3 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-4 | రూ. 50/- |
| క్రిస్మస్ బహుమానం యాక్టివిటి బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| క్రిస్మస్‌స్టోరి కలరింగ్ బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-2 | రూ. 35/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-3 | రూ. 70/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-4 | రూ. 70/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-3 | రూ. 50/- |
| మార్గము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ఆత్మఫలము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| బైబిల్‌బాలలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ధన్యతలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 50/- |
| విధేయత యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| దేవునియందలి భయభక్తులు యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| ఆదాము యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| అబ్రాహాము యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| నోవహు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| దావీదు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యాకోబు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యోసేపు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| మోషే యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యెహోషువ యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| సమ్సోను యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| గిద్యోను యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (ఒ.టి.) | రూ. 25/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (యన్.టి.) | రూ. 25/- |
| సండేస్కూల్ సాంగ్స్ బుక్ | రూ. 100/- |
| సండేస్కూల్ డైరి | రూ. 75/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-1 | రూ. 35/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-3 | రూ. 75/- |
| సండేస్కూల్ టీచర్స్ గైడ్ | రూ. 60/- |
| సంఘకాపరి-సండేస్కూల్ | రూ. 50/- |
| సండేస్కూల్ స్కిట్స్ | రూ. 50/- |
| సండేస్కూల్ మెమోరి వర్సెస్ బుక్ | రూ. 15/- |
| 52 బైబిల్ స్టోరీస్ | రూ. 75/- |
| సండేస్కూల్ స్టిక్కర్స్ (32 ప్యాక్) | రూ. 160/- |
| బైబిల్ ఇండెక్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ ఫ్యామిలి నేమ్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ నేమ్స్ గేమ్ | రూ. 450/- |
| బైబిల్ వర్సెస్ స్టార్ గేమ్ | రూ. 400/- |
| బైబిల్ నేమ్స్ ప్రిడిక్షన్ గేమ్ | రూ. 150/- |
| బైబిల్ క్విజ్ గేమ్ | రూ. 400/- |
| యానిమల్స్ అండ్ బర్డ్స్ ఇన్ బైబిల్ గేమ్ | రూ. 400/- |
| హెవెన్ అండ్ హెల్ మెమోరి వర్సెస్ గేమ్ | రూ. 550/- |

**బైబిల్ లిటరేచర్ మినిస్ట్రీ**
ఫోన్ : 9440217726

# నీ సృష్టికర్త

మానవశరీరంలో ప్రతి అవయవం నిర్దిష్టమైన విధులను నిర్వహించుటకు నిర్మించబడ్డాయి. అవి ఎందునిమిత్తం ఏర్పాటు చేయబడ్డాయో, ఆ పనిని నూరు శాతం చేస్తూ మనిషి మనుగడకు తోడ్పడుతున్నాయి.

మనిషి భూమిపైన వాతావరణ మార్పులను తట్టుకొని జీవించుటకు వీలుగా మనిషికి వెంట్రుకలు ఇవ్వబడడ్డాయి. సాధారణంగా వెంట్రుకలు అందం కొరకు ఇవ్వబడ్డాయి అని అందరూ అనుకుంటుంటారు. కానీ మనిషిపై బయట ఉష్ణోగ్రతల ప్రభావ తీవ్రతను తగ్గించడానికి ఏర్పాటు చేయబడ్డాయి.

తలపై వెంట్రుకలు మెదడును బయట ఉష్ణోగ్రతల నుండి పరిరక్షించడానికి ఇవ్వబడగా, చేతులమీద కాళ్ళ మీద వెంట్రుకలు చలి నుండి శరీరాన్ని కాపాడాడానికి ఏర్పాటు చేయబడ్డాయి.

అందంగా అలంకరించుకోవడానికి తప్ప ఎందకు పనికిరానివిగా మనుష్యులు భావించే తలవెంట్రుకలు సైతం దేవుని లెక్కలో ఉన్నవి. ఎంత ఆశ్చర్యం!

“మీ తలవెండ్రుకలన్నియు లెక్కింపబడియున్నవి” మత్తయి 10:30

ప్రత్యేకమైన ఉద్దేశంతో మానవులకు అనుగ్రహింపబడిన వెంట్రుకల నిర్మాణం పనితీరుతో పాటు కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుందాం!

వెంట్రుకలు కెరోటిన్ అనే ప్రొటీన్‌తో తయారవుతాయి. వెంట్రుకలలో ముఖ్యంగా రెండు భాగాలు ఉంటాయి.

మొదటిది చర్మంపై లేదా స్కాల్ప్‌పై మనకు కనిపించి వెంట్రుకలు. వీటిని హెయిర్ షాఫ్ట్ అంటారు.

రెండవది చర్మంలోపల ఉండే వెంట్రుక. దీనిని ఫోకల్ అంటాం. ఇది వెంట్రుకను చర్మంలోపల పట్టి ఉంచే ఆకారం. ఈ ఫోకల్ చివరన హెయిర్ బల్బ్ ఉంటుంది. ఇందులో నిరంతరం వృద్ధిచెందే కణజాలం ఉంటుంది. ఈ కణజాలానికి కావలసిన రక్త సరఫరాను అందించే ప్యూపిల్ అనబడే మరో భాగం అమర్చబడి ఉంటుంది.

వెంట్రుకల పెరుగుదలను 3 దశలలో చెప్పవచ్చును.

మొదటిదశ ప్యూపిల్ ద్వారా అందుతున్న నిరంతర రక్త సరఫరాతో కణజాలం నిరంతరం వృద్ధిచెంది వెంట్రుక ఏర్పడుట దీనికి దాదాపు 2 సం॥ల వరకు సమయం పడుతుంది.

రెండవదశ ఏర్పడిన వెంట్రుక పరిమాణాన్నిబట్టి హెయిర్ ఫోకల్ సంకోచించి అనుసంధానం చేయబడిన కణజాలం సహాయంతో చర్మం బయటకు నెట్టివేస్తుంది.

మూడవదశ కొంత వ్యవధి అనంతరం మరల క్రొత్త వెంట్రుకలు ఏర్పడి ముందుగా ఉన్న వెంట్రుకలు పూర్తిగా బయటకు నెట్టివేయబడుట (జుట్టు రాలడం).

మరల క్రొత్త వెంట్రకలు తయారవ్వడం జరుగుతుంది. ఇదంతా ఒక వలయాకార పద్ధతిలో జరుగుతుంది.

మన తలపై దాదాపు 1,00,000 నుండి 1,50,000 వరకు వెంట్రకలు ఉంటాయి.

ఒక్కొక్క వెంట్రుక దాదాపు 100 గ్రాముల బరువును మోయగలదు అంటే మన వెంట్రుకలతో దాదాపు రెండు ఏనుగుల బరువును (సుమారు 2 టన్నులు) మోయవచ్చు.

మానవ శరీరంలో అత్యంత వేగంగా వృద్ధిచెందే కణజాలం ఎముకమజ్జ (బోన్‌మ్యారో) కాగా దాని తరువాత స్థానం వెంట్రుకలదే.

మనకు కనపడే వెంట్రుకలు వాస్తవానికి జీవంలేని ప్రోటీన్ అనవచ్చు.

జీవం లేని వెంట్రుకలను చూసి మురిసిపోతూ, వాటిని అలంకరించుటకే సమయాన్ని వృథా చేస్తూ, వాటిని నిర్మించిన సృష్టికర్తను మరుచుట ఎంత అవివేకం.

చివరికి కేశాలంకరణ సమయంలో కూడా దేవునికి కృతజ్ఞత కలిగి ఉండాలి అనేది నేటి పాఠం.

ఆధునిక దృక్పథం

# క్రొత్త కోణాలు

## 12. ధన్యతలు: బహుమానం చెప్పబడని ధన్యత

**'నా నిమిత్తం జనులు మిమ్మును నిందించి, హింసించి, మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు" మత్త.5:11**

Blessed are ye, when men shall revile you, and presecute you, and shall say all manner of evil against you falsely for my sake_KJV

**ఇది ఒక ధన్యత. ముందున్న ఎనిమిది ధన్యతల్లో ఏదో ఒక బహుమానం ఉంది. ఇందులో కనుపించదు. ఇది ఒక ప్రత్యేకత. యేసు నిమిత్తం చేసే పనుల్లో కొన్ని చేస్తే దానికదే ఒక ధన్యత! ఈ చిత్రాన్ని క్రొత్తకోణాల్లో చూద్దాం. పది ఆజ్ఞల్లాగ ధన్యతలు కూడ పది అనేది నాకు, చిన్ననాటినుండి ఉన్న జ్ఞాపకాల్లో ఒకటి. ఇప్పుడు వానిని పరిశీలనగా చూస్తుంటే ఎనిమిది ఒకరకంగా, 9వది ఒకరకంగా, 10వది మరొకరకంగా అనిపిస్తాయి. కంఠత చేసేటప్పుడు మత్త.5:3-12లోని 10 వచనాలు కంఠత చేసేవాళ్ళం.**

యేసు, తన కొండమీది ప్రసంగంలో తాను స్థాపించబోయే పరలోక రాజ్యానికి రాజ్యాంగ విధుల్ని సూచిస్తూ, ఆ పరలోక రాజ్యంలో ధన్యులు (ఆనందమయ జీవులు)గా ఉండే వారి లక్షణాలు పై 8 ధన్యతల్లో సూచించాడు. అయితే పరలోక రాజ్యాన్ని భూలోకంలో స్థాపించటమనేది ఆయన ధ్యేయాల్లో ఒకటి. లేకుంటే యిహలోకం గాని, యిహలోక మానవజన్మకు సార్ధకతగాని (ముఖ్యంగా, యేసుక్రీస్తును వెంబడించటం వల్ల) ఏముంటుందని? కనుకనే, యేసు ఇహలోకానికి వచ్చినప్పుడు, రాబోయేవి యిప్పుడే పొందినట్లుగా చెప్తారు. దీనిని రియలైజ్డ్ ఎస్కటాలజీ అని దైవ శాస్త్రవేత్తలంటుంటారు.

క్రీస్తు రాజ్యాన్ని అచ్చంగా పరలోక సంబంధమైందన్నా, లేక మరణాంతరమైందన్నా, లేక, అచ్చంగా యిహలోక సంబంధమైందన్నా, లేక మన యిహలోక జీవితకాలంలోనిదేనన్నా సరిపోదు. దేవుడు పరలోక వాసి అని అనుకొంటాం కాని, ఆయన యిహ లోకంలో ఉండదనా?సర్వాంతర్యామి కనుక. మనం యీ లోకంలో పుట్టేది దేవుని ధన్యతనంతా చనిపోయింతర్వాతనే పర లోకంలో అనుభవించ టానికే కాదు. క్రీస్తును వెంబడిచేవారు ఇహలోకంలో కూడా కొంతైనా పరలోకానందాన్ని తమ హృదయాల్లో, కుటుంబాల్లో, పరిసరాల్లో, సంఘాల్లో చవిచూడాలనేది క్రొత్త నిబంధన, ముఖ్యంగా గలతీ, ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలు, సూచిస్తున్నాయి, చూడండి.

ఈ దృక్కోణంలో చూస్తే పైన పేర్కొన్న ఎనిమిది ధన్యతల బహుమానాలు ఈ లోకనివాసంలో కూడా పొందగల్గినవని గ్రహించవచ్చు. చాలామంది క్రైస్తవులు, దాదాపు క్రైస్తవేతరులందరూ, క్రైస్తవుల పౌరసత్యం పరలోకమని. అంతవరకను కొంటే ప్రమాదంలేదు. క్రైస్తవులు యిహలోక పౌరులు కానక్కర లేదనుకొంటే వారేదో భ్రమలో ఉన్నట్లే ఈ భ్రమ కొన్నిసార్లు గతంలో ఒక క్రైస్తవ గుంపు వారు 800 మంది సైనైడ్ త్రాగి మరణించటానికో, ఒకానొక ఆఫ్రికాదేశంలో ఇటీవల అటువంటి సామూహిక ఆత్మహత్యలకు దారి తీయడమో జరుగుతుంది.

కనుక, మనం, మొదట యిహలోక పౌరులం. దేవుడు మనకిలలో ఒక వాగ్దాత్త దేశాన్ని (కనాను) యిచ్చాడు. అది 'పాలస్తీనా'యే కాదు. మనం ఎక్కడ పౌరులమైతే అదే మన వాగ్దాత్త దేశం. ఐతే, మన తుదిగురి, స్వాస్థ్యం 'పరమ కనాను'. దాని గవిని మన జీవితపు తుదిశ్వాసతో మొదలౌతుంది. ఇహలోక పౌరసత్వాన్ని పరలోక పౌరసత్వ నమూనాగా మలచుకొనగల్గటమే క్రైస్తవ జీవిత యాత్ర, పోరాటం.

### తొమ్మిదవ ధన్యత

ఈ నేపథ్యంలో యేసు అచ్చంగా మరొక ధన్యతను సూచిస్తున్నాడు. మొదటి ఎనిమిదింటిని ప్రభువు సహాయంతోనే సాధించ గలం. అయితే, ఆ ఎనిమిది కూడా మనకు మనంగా లేక మన యిరుగు పొరుగు వారి సాంగత్యంలో సాధించగల్గేవని చూడవచ్చు: ఉదాహరణకు సమాధానపరచువారు కావాలంటే కర్తగా నీవుండాలి, కర్మగా లోకం లేక లోకస్తులుండాలి.

అయితే తొమ్మిదో అంశంలో యేసు 'నా నిమిత్తం' అని మొదలుపెట్టాడు. ఇది ప్రత్యేకమైన పిలుపు. యేసు తన సేవారంభంలోనే తాను గాని, తానువెంబడించేవారుగాని శ్రమలను భవించాలనేది స్మృతిలో ఉంది. ఆయన దేవుడు, దేవుని కుమారుడు, మానవుడు. కనుక, తనకు భూత, వర్తమాన, భవిష్యత్తులు జ్ఞాతమైనవి. అందుకే, ముందుగానే చెబుతున్నాడు: 'నా నిమిత్తం' అనేది, దారినిపోయే దానయ్యనుద్దేశించి చెప్పటం లేదు. ఎవరు తనను వెంబడిస్తారో, తనకు శిష్యులౌతారో, తనను విశ్వసిస్తారో, తనను రక్షకునిగా (మారు మనస్సు పొంది) అంగీకరించి, ప్రభువుగా స్వీకరిస్తారో అట్టివారికే చెప్పేది.

మొదట, యేసు తనను వెంబడించే వారిని ఏర్పరచుకొన్నాడు. వ్యక్తిగతంగా. వాళ్ళను 'శిష్యుల'న్నాం. ఆ శిష్యుల్ని ఇతరుల్ని శిష్యులుగా చేయమన్నాడు. వారు సువార్తికులన్నాం. వారి సువార్తమూలంగా శిష్యులైన వారిని విశ్వాసులన్నాం. అయితే, శిష్యులు, అపొస్త లులు కూడ మొదట విశ్వాసులే. వీరినంద రినీ ఒకానొక ఊరిలో మొదటిసారిగా 'క్రైస్తవులు' అన్నారు (అపొ. 11:26). జాగ్రత్తగా వాక్యము నానా హోదాల్లో ఉన్న వారంతా క్రైస్తవులేగా! క్రైస్తవు లంటే మొట్టమొదట క్రీస్తువారని, క్రీస్తు నామము పెట్టుకొన్నవారని, క్రీస్తును వెంబడించటానికి తలపెట్టినవారని (ఎంతగా వెంబడిస్తున్నారో అలా ఉంచుదాం. అది ఎవరిది వారికి తెలుసు. ఒకరు మరొకరిపై తీర్పు తీర్చ నక్కర్లేదు). ఆ క్రైస్తవులందరితో యేసు అంటున్నాడు 'నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి, హింసించి మీమీద అబద్ధ ముగా చెడ్డమాటలు పలుకునప్పుడు...' అని.

**హింస**

యేసు చెప్పిన నింద, హింసలాంటివనుభవించటం - (6) యేసు యెడల విశ్వాసపాత్రతను చూపటానికొక సదవ కాశం. యేసు చెప్పినట్లే. ఇంతకుముందు పరిశుద్ధుల, ప్రవక్తల రక్తసిక్తమార్గంలో నడవటం క్రీస్తుకోసం హింసలో పాల్గొనటం ఒక అంతిమఘట్టంలో పాల్గొనటంలోని పులకరింతల్ని అనుభ వించటం, ఎవరైనా హింసింపబడుతుంటే అతడు ఎన్నడూ ఒంటరిగా ఉండడు. తనతో పాటు క్రీస్తుకూడా హాజరులో ఉంటాడు. దాని. 3:19-25లో షద్రక్, మేషాక్, అబేద్నెగో అనే ముగ్గురు కాక అగ్నిగుండంలో కనిపించిన నాల్గవ వాడెవ డంటారు? అనగా, యేసు నిమిత్తం నింద, హింసాదులు అనుభవించటంక్రీస్తుతో అత్యంత సమీప సాహచర్యం పొందట మన్న మాట అందుకని. యేసు క్లుప్తంగా వారు ధన్యులంటు న్నాడు. వారికి మరే బహుమానం చెప్పలేదు. ఆయన సాహ చర్యమే ధన్యత. అది ఇస్తానని ఆయన మాటల్లో చెప్పలేదు. ఆయన సేతురు, యోహానులను పిలిచినప్పుడు రమ్మన్నాడేకాని ఏ బహుమానాన్నిస్తాననలేదు. వాస్తవానికి ఆయన మాటవిని ఆయన్ని వెంబడించిన వారికందరకూ శ్రమలు, శిరచ్ఛేదాలే కదా! ఆయన మొదటి పన్నెండుమంది శిష్యులను చూద్దాం!

**శిష్యులు/అపొస్తలులు**

(2.10:3: 5 3:18: 55 6:14: ??.1:13)

1. అంద్రెయ జాలరి. తండ్రి యోనా, బేత్సయిదా వాసి, పేతురు సోదరుడు. పేతుర్ని క్రీస్తు యొద్దకు తెచ్చినవాడు (యోహా. 1:40). ఆయన రష్యా, స్కాట్లాండ్, గ్రీసు దేశాల్లో ఇలవేల్పు ఆకాయ గవర్నరు ఆయనకు సిలువ మరణం విధించాడు. తన ప్రభువు మరణించిన సిలువ మీద మరణించడం తన ప్రభువుకు చిన్నతనమని

ఆకారం సిలువ మీద శిక్షించమని కోరుకొన్న హతసాక్షి.

2. బర్తలొమయి తండ్రి తల్మయి. గలిలయ కానా నివాసి, గొప్పింటి బిడ్డ (2సమూ. 3:3), రాజవంశస్థుడు కావచ్చును. యోహా. 1:51లో ఫిలిప్పుతోడి నతనియేలు ఇతడు కావచ్చు నేమో. ఆర్మీనియా సంఘ స్థాపకుడు. ప్రాణంతోనే చురకత్తులతో చర్మం ఒలిచి చంపబడ్డ హతసాక్షియని ప్రతీతి.

3. యాకోబు (పెద్ద) తండ్రి జెబెదయి. తల్లి సలోమి, యోహాను అన్న, బేత్సయిదా నివాసి, యెరూషలేములో ఉన్నాడు. జాలరి, క్రీ.శ. 44లో హేరోదుచే శిరచ్ఛేదం చేయబడిన హతసాక్షి (అపొ. 12:1,2).

4. యాకోబు (చిన్న) : తండ్రి అల్పయి. తల్లి మరియ, యూదా సోదరుడు. గలిలయ వాసి. యాకోబు పత్రిక వ్రాశాడు. పాలస్తీనాలో వాక్యం ప్రకటించాడు. ఐగుప్తులో సిలువ వేయబడి హతసాక్షి అయ్యాడు. కొందరు అంపంతో కోయబడ్డాడంటారు.

5. యోహాను తండ్రి జెబెదయి, తల్లి సలోమి, యాకోబు (పెద్ద) తమ్ముడు. ఇద్దరికీ ఉరిమెడువారను బిరుదు. వృత్తి జాలరి, బెత్సయిదా వాసి. యోహాను సువార్త, 1.2.3 యోహాను పత్రికలు, ప్రకటన గ్రంథం వ్రాసిన వాడు. యేసు రొమ్మునానుకొనిన శిష్యుడు. యేసు అంతరంగికులలో ఒకడు. మధ్యాసియాలో సువార్త ప్రకటించాడు. దేశ బహిష్కార పత్మాసు ద్వీపములో బహుకాలం కారాగార శిక్ష అనుభవించి పండు వృద్ధాప్యంలో సహజంగా మరణించాడు. చావు తప్ప అను భవించిన హింసలకు తరుగులేదు.

6. యూదా: ఇతడు మూడు పేర్లవాడు. తద్దయి, లెబ్బయి. అనే పేర్లున్నాయి. తండ్రి అల్ఫయి. తల్లి మరియ, యాకోబు (చిన్న) సోదరుడు. గలిలయ వాసి, జాలరి కావచ్చు. జెలోతీయులలో ఒకడు. తీవ్రవాది. అయినా యేసు ప్రేమను పుణికిపుచ్చుకొన్నవాడు. అష్షూరు, పారశీకంలో సువార్త ప్రకటించాడు. హతసాక్షి అయ్యాడు.

7. యూదా ఇస్కరియోతు యూదయలోని కీరియోతు గ్రామ వాసి, యేసు కూటమికి ఖజానాదారుడు. 30 రూకలకు

ప్రలోభపడి యేసునప్ప గించాడు. ద్రోహి అయ్యాడు. ఉరిపోసుకొని, పొట్టపిగిలిపడి చచ్చిపోయాడు. అదో రకమైన హతసాక్షియేమో!!

8. మత్తయి : ఉరఫ్ 'లేవీ'. యూదుడు. కపెర్నహూము నాసి, సుంకరి. యూదులు సుంకరులను కుక్కలుగా చూస్తారు. ప్రభువు పిలుపు నందుకున్నాడు. మత్తయి సువార్త వ్రాశాడు. ఇథియోపియాలో సువార్త చెప్పాడు. తల్లక్రిందులుగా సిలువ వేయబడి హతసాక్షి అయ్యాడు.

9. పేతురు : తండ్రి (బర్)యోనా. జాలరి, బేత్సయిదా వాసి, 1,2 పేతురు పత్రికలు వ్రాశాడు. యేసు అంతరంగికుడు, ఇతర శిష్యుల తలలో నాలుక, దుందుడుకు పేతురు. సీమోను' అనే గ్రీకుపేరు (మార్కు 1:16), కేఫా అనే హెబ్రీ పేరు (1కొరిం. 1:12) ఉన్నాయి! రాయి అని అర్ధం. బబులోను వరకు పోయి సేవచేశాడు. తల్లక్రిందులుగా సిలువవేయబడి హతసాక్షి అయ్యాడు.

10. ఫిలిప్పు : బేత్సయిదా వాసి, జాలరి అయి ఉండవచ్చు. ఇథియోపియా నపుంసకుని మార్చిన వాడు (అపొ. 8:26). ఫ్రుగియాలో సువార్త చాటాడు. ఉరితీయబడ్డాడు. తన శవాన్ని నారబట్టలతో కాక పేసిరస్ పట్టతో చుట్టమని ప్రభువుకన్నా తన్నుతాను తగ్గించుకున్న హతసాక్షి.

11. సీమోను: గలిలయ నివాసి, కనానీయుడు (మత్త 10:4), జెలోతీయుడు, యూదా దేశభక్తి ఛాందసుడు. జాలరి, మత తీవ్రతను సువార్త ప్రకటించటంలో తీవ్రత చూపాడు. హతసాక్షి మరణం పొందాడు.


12. తోమా అనే హెబ్రీపేరుకు దిదుము అనే గ్రీకు పేరు ఉంది. ప్రతిదీ పట్టిచూడందే నమ్మేవాడు కాదు. అలా నమ్మిందాన్ని విడిచిపెట్టే వాడు కాదు. సందేహించే తోమా అంటాం. గలిలయ వాసి, పార్థియా, పారశీకాలలోనేకాక ఇతని ప్రత్యేకత ఇండియా వరకు వచ్చాడనే సాంప్రదాయముంది. ఇండియాలో బరిశెలు, బాణాలచే చంపబడి హతసాక్షి అయ్యాడు.

ఇంకా స్తెఫను, పౌలు, సంఘపితరులు, ఆది క్రైస్తవులు, కమ్యూనిస్టు దేశాల్లోని లక్షలాది ఆధునిక క్రైస్తవులు, భారత దేశంలో వేలాది గ్రహంస్టెయిన్స్‌లాంటి క్రైస్తవులు హతసాక్షులై హింసలకు, నిందలకు గురయ్యారు, అవుతున్నారు.

పాపాన్ని ఖండించినా, పవిత్ర జీవితం జీవించాలన్నా, యేసుకు సాక్షి కావాలన్నా (నిజంగా) నింద, హింస మొదలైనవి తప్పవు. మనం అనుభవించే నింద, హింస మొదలైనవి 'యేసు నిమిత్తం' అయితే, మనం తప్పక ధన్యులం. ధన్యతంతా క్రీస్తు మనతో ఉంటమే. వేరొక బహుమానమంటూ చెప్పబడలేదు, అవసరం కూడ లేదు. పౌలు యేసు కొరకెన్నో నిందలు, హింసలు పొందాడు (2కోరిం. 11:23-29 చదివిన నిందలు, శ్రమలంటే ఒక అవగాహన వస్తుంది). చివరకు పౌలు హత సాక్షియైనట్లు సంఘ సాంప్రదాయం చెబుతుంది. అలాంటి పౌలు, 'నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే: చావైతే లాభము' (ఫిలి. 1:21) అనేది ఈ ధన్యతకు గీటురాయి.

**వచ్చే మాసం: ఆనందించుడి, సంతోషించుడి**

## బైబిల్ పద వినోదము-2 జవాబులు



**జవాబులు పంపినవారు :**

1. సామ్యేల్‌జాన్-పులివెందుల, 2. కస్తూరి జక్కం-సత్తెనపల్లి 3. సందీప్‌తేజ-సూళ్ళూరుపేట, 4. బి. ప్రేమలత-నెల్లూరు, 5. కె. ప్రభాకర్ -వెంకటగిరి 6. బి. సరోజిని-గుంతకల్లు 7. శాంతాగ్రేస్- మచిలీపట్నం, 8. దేవదాసు-నంద్యాల, 9. జి. ఏంజల్ పౌలాస్- ఒంగోలు, 10. కె. సత్యవర్ధన్‌రావు -కణెవరం 11. మేరిపవిత్ర- మంచిర్యాల, 12. సూర్యతేజ -వనపర్తి 13. నెహెమ్యా-చిన్నగంజాం 14. దయరాజు-రామానుజపురం, 15. కె.బెంజిమెన్-విజయవాడ, 16. శాంతకుమారి-కొత్తపేట

# బలిపీఠము

హన్నాకృప పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తునందు మీకందరికి నా ఈ వందనములు.

ఒక బలిపీఠాన్ని ఇలా నిర్వచించవచ్చును. ఒక శరీరం, ఆలయం, త్యాగం, ఆరాధన, ప్రతిష్ఠ స్థలము, మానవులు మరియు ఆత్మ జీవుల మధ్య సమావేశ స్థానము. ఒప్పందాలు కుదుర్చుకుని ప్రమాణాలు చేసుకునే ప్రదేశం. దేవదూతల రాకపోకలకు దారి దారితీసేలా ఆత్మ ప్రపంచంలోకి ఒక ద్వారము. దానిపై బలిని తినడానికి ప్రార్థించబడే ఆత్మలను బట్టి ఆశీర్వాదాలను లేదా శాపాలను ఆకర్షించగల స్థలము. నీతిమంతుని బలిపీఠం నుండి తనకు వచ్చే ధూపాన్ని దేవుడు ఎప్పటికీ తృణీకరించడు. నిర్గమకాండము 20:24-25. ఈ బలిపీఠం ఎలా ఉండాలో నిర్దేశిస్తుంది. మన దేవునికి నీతి బలిపీఠాలను నిర్మించడంలో "మొదటి అడుగు" మన స్వంత జీవితాలను ప్రభువుకు సజీవ బలిపీఠంగా మార్చుకోవటం. పాతనిబంధనలో కూడా చాలామంది భక్తులను దేవుడు పర్వతశిఖరాల మీద ఒక బలిపీఠము కట్టి బలులను అర్పించమని చెప్పాడు. అబ్రాహాము కొత్త ప్రదేశానికి వచ్చి తన గుడారం వేసిన ప్రతీసారి, అతను చేసిన మొదటి పని ప్రభువుకు ఒక బలిపీఠం నిర్మించడం. దేవుడు అబ్రహాము యొక్క కుమారుని బలిగా అర్పించమని అడిగాడు. అయితే అబ్రాహాము దేవుని మాటకు లోబడి, తాను ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరియా పర్వతమునకు బయలుదేరెను. అక్కడ తన పనివారితో– "నేనును ఈ చిన్నవాడును అక్కడికి వెళ్ళి (దేవునికి) మ్రొక్కి మరల మీ యొద్దకు వచ్చెదమని చెప్పెను (ఆదికాండము 22:5). అనగా దేవున్ని ఆరాధించడం అబ్రాహాము ముఖ్య ఉద్దేశం. ఆరాధన అంటే మనం పాడేది కాదు. మన జీవితాలతో మనం నిర్మించేది. దేవుడు మన జీవితంలో ఒక బలిపీఠాన్ని నిర్మించాలని కోరుకుంటున్నాడు. అది మనం దేవున్ని కలుసుకునే స్థలము. నీ జీవితంలో కూడా దేవున్ని కలుసుకోవడానికి ఒక ప్రత్యేకమైన స్థలము ఏర్పరచుకొనుట మంచిది. దేవునితో ఏకాంతమైన సమయం గడపాలి. అక్కడ ఆయన సన్నిధిని మీరు అనుభవిస్తారు. మరియు మీరు అక్కడ ఆయనతో అతీంద్రియ ఎన్‌కౌంటర్లు కలిగి ఉంటారు. ఆదికాండము 25:16-17. అలాంటి ఒక సందర్భాన్ని వివరిస్తుంది. అందులో యాకోబు ఒక ప్రత్యేకమైన ప్రదేశంలో ఒక రాయిని తలగడగా చేసుకుని నిద్రిస్తాడు. అతనికి ఒక తీవ్రమైన కల వచ్చింది. ఆ ప్రదేశంలో దేవదూతలు పరలోకం మరియు భూమి మధ్య ఎక్కుతూ దిగుతూ ఉండటం చూశాడు. తరువాత ఆతను దేవున్ని స్వయంగా చూశాడు. మరియు దేవుడు అతనితో అతని భవిష్యత్తు గురించి మాట్లాడాడు. అప్పుడు యాకోబు నిద్ర నుండి మేల్కొని నిజంగా యెహోవా ఈ స్థలంలో ఉన్నాడు. ఈ స్థలం ఎంత భయంకరంగా ఉంది! ఇది దేవుని మందిరం తప్ప మరొకటి కాదు, ఇది స్వర్గ ద్వారము అని అన్నాడు. బలిపీఠం అంటే పూర్వకాలంలో రాళ్ళతో కట్టే బలిపీఠం కాదు కానీ, మీ హృదయంలో కట్టవలసిన ప్రార్థన అనబడే బలిపీఠం కట్టుకోవాలి. అంతేకాక సజీవయాగముగా మిమ్మును మీరు దేవునికి అర్పించుకోవాలి. "సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను" రోమా 12:1. మీ హృదయంలో ఒక బలిపీఠం నిర్మించటం వలన జీవితంలోని గందరగోళం నుండి విడిపోయి దేవునితో ముఖాముఖిగా మాట్లాడడటానికి మీకు అవకాశం లభిస్తుంది. ఎందుకంటే మీ హృదయంలో ఒక బలిపీఠం ఉండటం వలన దేవునితో సమయం గడపటం అనే రోజు వారీ క్రమశిక్షణను పెంపొందించుకోవచ్చును. మీ హృదయములో దేవునికి బలిపీఠము కట్టుకొని దేవుని సన్నిధిని నిత్యము గడుపుటకు నీవు సిద్ధమైతే దేవుడు మీతో ఉంటాడు. దేవుడు మిమ్మును మీ కుటుంబమును దీవించును గాక! ఆమేన్.

**–ఇట్లు డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు**

# ఘనత కోరుకొనవద్దు

**“మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము” (లూకా 16:15).**

ఈ లోకంలో పుట్టిన మనుష్యులలో, ‘సాధారణ జీవితం జీవిద్దాం, ఉన్నదాంట్లో సర్దుకొని పోదాము’ అన్న ఆలోచనతో ఉండేవాళ్ళు చాలా అరుదుగా ఉంటారు. సాధ్యమైనంత వరకు తమ స్థాయి కంటే గొప్పగా జీవించాలన్న ఆశయంతోనే ఉంటారు. ఆ స్థాయిని పొందటానికి కావలసిన సరంజామా అంతా సమకూర్చుకుంటారు. ముందుగా ఒక సొంత ఇల్లు కట్టుకొని స్థిరపడాలని కోరుకుంటారు. గుడిసెలో జీవించే వారు శ్లాబు వేసిన ఒక పక్కా ఇల్లు వుంటే బాగుంటుంది అను కుంటారు, పక్కా ఇంట్లో వుండే వారు, ఇంకా ఎక్కువ గదులు వుండే మేడలో వుండాలని కోరుకుంటారు. ఇంకా ఇంటికి సంబంధించిన వస్తువులు, కార్లు, స్థలాలు, పొలాలు, బంగారం, డబ్బు ఎంత ఎక్కువగా సంపాదిస్తే తన స్థాయి అంత పెరుగు తుంది. కాబట్టి వీటి సంపాదనే ధ్యేయంగా వారి జీవితం వుంటుంది. డబ్బు సంపాదించడానికి రకరకాల మార్గాలు అన్వేషిస్తుంటారు. ఉద్యోగం ద్వారానో, వ్యాపారం ద్వారానో వచ్చే డబ్బు తమ విలాసాలకి సరిపోకపోతే ఇంకా ఇతర మార్గాల ద్వారా సంపాదించాలని కోరుకుంటారు. సగటు మనిషి యొక్క ఆలోచనా విధానం ఇలానే ఉంటుంది. ఒక మనిషి తన కొరకు రోజుకి వెయ్యి రూపాయలు ఖర్చు చేస్తే 70 సంవత్సరాలకు 2 కోట్ల 56 లక్షలు ఖర్చు చేస్తాడు. ఒకవేళ ఆ మనిషి 10 కోట్లు సంపాదించినా ఇంకా సంపాదించాలి అనుకుంటాడు. చనిపోయే వరకు కూడా సంపాదిస్తూనే ఉంటాడు. ఇంత కష్టపడి, ఒళ్ళు హూనం చేసుకొని అన్యాయం గానో, అక్రమంగానో డబ్బు ఎందుకు కూడబెట్టుకుంటారు? తను ఎలాంటి కష్టాలు పడకుండా సుఖంగా ఉండటానికే కదా! ఈ లోకములోని భోగాలను అనుభవించడానికే కదా మనిషి సంపాదిస్తుంటాడు. ఇదంతా తన ‘ఘనత’ కోసమే. మనిషి తన ప్రతి విషయంలోను ఘనత చూపించుకోవాలని ఆరాటపడుతుంటాడు. ఈ లోకంలో జీవించే మనుష్యుల ముందు తన గొప్పతనాన్ని ప్రదర్శించుకొని ‘ఘనత’ పొందాలని కోరుకుంటాడు. ఈ లోకంలో మనిషి జీవించ డానికి అవసర మైనది ఆహారము. ఆహారము తినకపోతే మనిషి చనిపోతాడు. ఘనత లేకపోతే మనిషి చనిపోతాడా? అయినప్పటికీ ఇల్లు, స్థలాలు, పొలాలు, కార్లు సంపాదించడం ద్వారా మనిషి ఘనత కోరుకుంటాడు. ఇవన్నీ మనిషి ప్రాణాలను కాపాడలేవు. అందుకే మనిషి దేనినైతే తనకు ఘనముగా ఎంచుకుంటాడో దానిని దేవుడు అసహ్యించుకుంటాడు. తనను సృష్టించిన దేవున్ని గుర్తించకుండా, సృష్టింపబడిన వాటి ద్వారా ఘనత పొందాలనుకొనే వారు దేవుని దృష్టికి అసహ్యులు. రోమా 1:25లో వ్రాయబడిన ప్రకారం “సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించే” వారిని దేవుడు అసహ్యించు కుంటాడు. అయితే మన జీవితాలలో దేవుడు మనకు ఘనతగా ఉండి, ఆయనను మనం ఘనపరచినట్లయితే కొండమీద ఉండు పట్టణములాగా దేవుడు మనల్ని ఉంచుతాడు. *“దేవుడైన యెహోవా సూర్యుడును కేడెమునై యున్నాడు. యెహోవా కృపయు, ఘనతయు అనుగ్రహించును. యథార్థముగా ప్రవర్తించు వారికి ఆయన ఏ మేలుయు చేయక మానడు” (కీర్తనలు 84:11).* కాబట్టి ఈ భూమి మీద మనుష్యుల ద్వారా ఘనతను కోరుకొనకుండా దేవుని ముందు యథార్థ హృదయం కలిగి జీవిద్దాము.

## విజ్ఞప్తి

‘హన్నాకృప’ పత్రిక కావాలని అనేకమంది ఫోన్స్ ద్వారా అడుగుతున్నారు. చందా కడతాము మాకు పంపమని అడిగిన వాళ్ళందరికీ పంపాలంటే ఇప్పుడు చందా కట్టకుండా ఉచితంగా పత్రిక పొందుతున్న వాళ్ళం దరికీ ఆపాలి. నేటి పరిస్థితులలో పత్రిక నిర్వహణ చాలా వ్యయప్రయాసలతో కూడుకొని ఉన్నప్పటికీ, కేవలం విశ్వాసం ద్వారానే ఈ పత్రిక నడుపగలుగుతున్నాము. అయితే పాఠకులు చందా కట్టడం తమ బాధ్యతగా గుర్తిం చాలి. ఎందుకంటే మీరు చందా కట్టటం వలన ఇంకా అనేకమందికి పత్రిక పంపడానికి సాధ్యమవు తుంది. సంవత్సరమంతటికీ కలిపి కేవలం **350/-** రూపాయలు అన్నది ఎన్నతగినది కాదు. కావున పాఠకులు సహృదయంతో ఆలోచించి చందా కట్టవలసినగా ప్రభువు పేరట వేడుకొనుచున్నాను. –ఎడిటర్

# ఏ అపాయము నీ దరి చేరదు

**"నీ ప్రక్కను వేయిమంది పడినను, నీ కుడిప్రక్కను పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకు రాదు" (కీర్తనలు 91:7)**

ఈ భూమ్మీద మనం పుట్టింది మొదలుకొని చనిపోయే వరకు మనకు ఎప్పుడూ అపాయం పొంచి ఉంటుంది. దేవుడు ఈ భూమిని చాలా అందమైనదిగా చేశాడు. ఈ భూమ్మీద చేసిన ప్రతిదీ దేవునికి చాలా మంచిదిగా కనబడింది. అయితే మానవులకు ఈ భూమి మీద ప్రమాదాలు ఉంటూనే ఉంటాయి. దేవుడు మనిషిని చేసిన తర్వాత ఏదెను తోటలో దేవుని సంరక్షణలో ఉన్నంతకాలం మనిషికి అపాయము సంభవించడం కానీ, ఎలాంటి ప్రాణభయం కానీ లేకుండా నిశ్చింతగా జీవించాడు. ఎందుకంటే అప్పటికి మనిషి జీవితం లోకి మరణం ప్రవేశించలేదు. ఎప్పుడైతే మనిషి దేవుని ఆజ్ఞకు వ్యతిరేకంగా తన స్వంత నిర్ణయం తీసుకున్నాడో అప్పుడే దేవుడు మనిషికి వేసిన రక్షణ కవచం నుండి తనకు తానుగా బయటకు వచ్చాడు. దేవుడు మనిషి ఎదుట ఉంచిన జీవము, మరణము లలో మనిషి మరణము వైపే మొగ్గు చూపించాడు. అప్పుడే మరణము మనిషి జీవితంలోకి ప్రవేశించింది. అప్పటి నుండే మరణము మనిషిని కాటు వేయటానికి అనేక రకాలుగా పొంచి వుంది. ప్రమాదాలు, వ్యాధులు, హత్యలు, ఆత్మహత్యలు లాంటి అనేక రూపాల్లో మరణం మనిషి చుట్టూ తిరుగుతుంది. ఏ క్షణంలోనైనా మనిషికి దేవుడు ఇచ్చిన ఆయుష్షును కబళించ టానికి సిద్ధంగా ఉంది. మనిషి తనకు తానుగా ఏ అపాయం నుండి తప్పించుకోలేదు. అయితే దేవునితో ఉన్న వారికి మాత్రం దేవుడు ఒక కంచె వేస్తాడు (యోబు 1:10). అప్పుడు మనిషిని మరణం ఏమీ చేయలేదు. *"మరణము తప్పించుట ప్రభువైన యెహోవా వశము" (కీర్తనలు 68:20).* దేవుడు నీకు అనుగ్ర హించిన ఆయుష్షు పూర్తయ్యే వరకు నీ ప్రక్క వెయ్యిమంది పడినా, నీ కుడి ప్రక్క పదివేలమంది కూలినా మరణం నిన్నేమి చేయలేదు. ప్రపంచమంతా యుద్ధభయంతోనో, తెగుళ్ళ భయంతోనో అట్టుడికి పోతున్నాసరే నీవు భయపడాల్సిన పని లేదు. ఎందుకంటే, దేవుని నమ్మినవారిని ఆయన కంటికి రెప్పలా కాపాడుతుంటాడు. *"నీకు అపాయమేమియు రాదు ఏ తెగులును నీ గుడారము సమీపించదు. నీ మార్గముల న్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును. నీ పాదములకు రాయి తగులకుండ వారు నిన్ను తమ చేతుల మీద ఎత్తి పట్టుకొందురు" (కీర్తనలు 91:11,12).* ఈ వాక్యం కేవలం దేవునియందు భయభక్తులు గల వారికి మాత్రమే వర్తిస్తుంది. అంతే తప్ప ఇలాంటి వాక్యాలని, ఇంట్లో ఫ్రేమ్ చేయించి తగిలించుకుంటేనో, పర్సులో పెట్టు కుంటేనో, కారు, బైకు మీద రాసుకుంటేనో దేవుడు మనల్ని కాపాడతాడు అనుకోవడం అవివేకం అవుతుంది. నీవు దేవున్ని నమ్మకుండా, దేవునికి ఇష్టమైన జీవితం జీవించకుండా, దేవుని మీద ఆధారపడకుండా నీ ఇష్టానుసారమైన జీవితం జీవిస్తూ కేవలం బైబిలు వాక్యాలని ఆధారం చేసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. నీవు దేవునియందు భయభక్తులు కలిగి, ఆయన మీద ఆధారపడినప్పుడు దేవుడు యోబుకు వేసినట్లే నీకు కూడా ఒక కంచె వేస్తాడు. అప్పుడు సాతానుకు నిన్ను ముట్టే అధికారం ఉండదు. మరి దేవుడు నీకు కంచె వేయాలని కోరుకున్నట్లయితే దేవుని దగ్గరకు రావాలి.

## గమనిక

**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**
**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,**
**ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక**
**6వ లైను, క్లౌపేట, ఒంగోలు-523001**
**ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726**

# నా కుటుంబము



**భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.**

మానవ సృష్టిలో దేవుడు కుటుంబానికి ప్రత్యేకస్థానం కల్పించాడు. ఆయన ఈలోకంలో నేరుగా మానవునిగానే అవతరించి, సిలువ మరణం పొంది మనకు పాపక్షమాపణ కల్పించవచ్చును లేక మరియమ్మకు యోసేపుతో కుటుంబం ఏర్పరచకుండానే కన్యకకు జన్మించ వచ్చును. తర్వాత మరియమ్మను యోసేపును కుటుంబ జీవితంలో వారిని ఒకటిగా చేయవచ్చును. కన్యకగా ఉన్న మరియమ్మ గర్భంలో పరిశుద్ధాత్మ ఆవరింపు ద్వారా ప్రవేశించిన తర్వాత వారిద్దరిని కుటుంబముగా ఏర్పరచి, ఆమె ప్రసవించే వరకు యోసేపు ఆమెను ఎరుగకుండునట్లు చేసి, యేసు జన్మించిన తర్వాత యోసేపు మరియమ్మను ఎరుగుట ద్వారా వారికి యాకోబు, యోసే, యూదా, సీమోను అను నలుగురు మగపిల్లలు, కనీసం ఇద్దరు ఆడపిల్లలు జన్మించేటట్లు చేయవచ్చును.

అంటే రక్షకుడై, మానవుడైన దేవుడు ఖచ్చితంగా ముప్పై సంవత్సరాల వరకు కుటుంబ జీవితం అక్కచెల్లెలతో, అన్న దమ్ములతో, ఇరుగు పొరుగు వారితో, స్నేహితులతో, చర్చి (సమాజమందిరం)లో పాస్టర్లతో ఎలా జీవించాలో మానవులకు మార్గదర్శకంగా జీవించాడు. అంటే తల్లిదండ్రులను సన్మానించడం, చెల్లెళ్ళకు వివాహం చేయడం, తండ్రి చనిపోయిన తర్వాత కుటుంబ బాధ్యతలు విషయం నెరవేర్చెను. ఇప్పుడు సంఘంలో, సమాజంలో ఎంత హోదా ఉన్నా, ఆత్మీయ జీవితంలో బోధకునిగానో సువార్తకునిగానో జీవిస్తున్నా కూడా కుటుంబానికే మొదటి స్థానం ఇవ్వాలి.

నీతిమంతుడైన లోతు కుటుంబాన్ని పరిపాలించడంలో అశ్రద్ధ వహించినందు వలన చివరికి ఏమయ్యాడో మనకు తెలుసు. పాతనిబంధన క్రొత్తనిబంధన అని వేరుగా లేకుండా బైబిలులో మొదటి అక్షరం నుండి చివరి అక్షరం వరకు యేసుప్రభువే కనిపిస్తాడు. పాతనిబంధన అంటే పాతబడినది అని కాదు. ఆదాము కథ నిన్నటిది కాదు నేటిదే. ఆదాముతో "నీవు నీ భార్య మాట విని, తినవద్దని నీకాజ్ఞాపించిన మాట మీరావు కనుక..." అని ప్రభువు అంటున్నాడు.

నాకు తెలిసిన వయస్సు మళ్ళిన స్త్రీతో "నీ భర్తకి ఇలా చెయ్యకూడదని మీరు చెప్పకూడదా?" అంటే ఆమె "అయ్యా! భర్తకి భార్య విధేయురాలై యుండాలి కనుక ఆయనను సరియైన దారిలో నడిపించమని ప్రభువును ప్రార్థిస్తున్నాను. ప్రభువునందు విశ్వాసమున్నది" అన్నది. దేవుడు భార్యని ప్రేమించమన్నాడు కాని ఆమె చెప్పిన మాట కంటే దేవుని మాటకు, బైబిలుకు ఎక్కువ విలువ ఇవ్వాలి.

విశ్వాసియైనవాడు సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు తన ఇంటివారిని బాగుగా ఏలువాడునై యుండాలి. అంటే భార్యబిడ్డల యెడల కఠినంగా ఉండాలని కాని, భార్యని కొట్టాలని కాదు. ఇంటి యజమాని సత్ప్రవర్తన చూసి ఇల్లంతా ప్రభువు లోనికి నడిపించబడుతుంది. ఈ లోకంలో మన పిల్లలు గొప్ప స్థితిలో ఆర్థికముగా గాని, అంతస్తులోకాని గొప్పగా ఉండాలని ఎంతో కోరుకొని ఎన్నో చేస్తాము. కాని ఇక్కడ కుటుంబమంతా కలసి ఒకే పాత్రలోనిది త్రాగి, ఒకే పాత్రలో వండిన వంటకం భోంచేసి, ఒకే కప్పు క్రింద పండుకొని, ఈ లోకం వదిలిన తర్వాత కొందరు సాతానుతో కలిసి నరకాగ్నిలో వేదన అనుభవించడం మనం చూడవలసి వస్తుంది. ఈ నిజాన్ని నమ్మితే చాలామంది చాలా విషయాల్లో, అంటే "నీవు హేయమైన దానిని నీ ఇంటికి తేకూడదని" మోషే చెప్పాడు కనుక ఇంటిని కాపాడటానికి మనుష్యులను జీతానికి పెట్టుకుంటాము, కుక్కల్ని పెంచుకుంటాము. అయితే నీవు ఇంట్లోకి శపితమైనవి అంటే మనం చేసే పనులు తల్లిదండ్రులు

చనిపోయినా, వారు తమ ఇంటిలోనికి తెచ్చిన శాపం వారి పిల్లలను వెంటాడుట మనం చూస్తున్నాము. తల్లిదండ్రులు కుటుంబానికి తెచ్చిన దీవెనలు 'పిల్ల పిల్లతరము' వరకు నిలుచుండుట కూడా మనం చూస్తున్నాము.

ఆకాను తన ఇంటివారికొరకు నేలలో దాచినది అతని కుటుంబమంతటి మరణానికి కారణమైనది. కోరహు, దాతాను, అబీరాములు మోషేపై చేసిన తిరుగు బాటుకు వారి కుటుంబాలన్ని భూమిలోకి పోయినవి. కుటుంబము కొరకు పొలము సంపాదించిన అహాబు కుటుంబసభ్యులు కుక్కలచేత తిని వేయబడ్డారు. దావీదు ఒక కుటుంబమును నాశనం చేసినందున అతని కుటుంబంలోనే చిచ్చులేచినది.

దేవుని ప్రణాళికలు ఎన్ని? అన్నిటిలో 'కుటుంబము' అనేది అతిప్రాముఖ్యమైనదిగా ఆయన భావించాడు. అందుకే ఆదామును నిర్మించిన దేవుడు అతనికి కుటుంబమును ఏర్పాటు చేసేంత వరకు నెమ్మదిగా లేడు. ఆడ మగ కలసి సంతానం సంపాదించినప్పటికి ఆ సంతానం కుటుంబంగా జీవించసాగింది మానవులలోనే! కుటుంబం ఏర్పాటు దేవుని ద్వారానే జరగాలి. కుటుంబం ఏర్పడిన తర్వాత దేవుడు పెట్టిన కట్టడలోనే పరిపాలించాలి. పాత నిబంధన అంతా కుటుంబాల కథలే. కుటుంబ యజమానినిబట్టి కుటుంబం ఉంటుంది. నోవహు నీతిమంతుడైనందున, "నీతో నా నిబంధన స్థిరపరచుదును. నీవును నీతో కూడ నీ కుమారులును, నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను" అన్నాడు. నోవహు నీతిమంతుడు అని ఎలా సర్టిఫికేట్ ఇవ్వబడింది? తన ముగ్గురు కుమారులను భయభక్తులతో పెంచాడు. తన కుటుంబాన్ని రక్షించుకున్నాడు. యోబు తన పిల్లలందరి కొరకు ఉదయాన్నే నిద్రలేచి ప్రార్థించేవాడు (బలి అర్పణ).


**సండేస్కూల్/V.B.S. బుక్స్**

**మరియు గేమ్స్ కొరకు**

**ఫోన్: 9440217726**


## చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (06-07-24) | 3000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (06-12-24) | 3000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| పి.వి.కెరోలిన్, గుంటూరు | (11-12-24) | 2000 |
| డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు | (22-01-24) | 1500 |
| జయ, గుంటూరు | (6-3-24) | 1500 |
| జి.మాణిక్యమ్మ అనంతపురం | (25-3-24) | 1000 |
| గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) | | 1000 |
| కె. రజిని, నరసరావుపేట | | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (09-11-24) | 1000 |
| కె. ప్రకాశరావు, నరసరావుపేట | (14-01-25) | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (25-12-24) | 500 |
| డి. నాగేశ్వరరావు, సంతరావూరు | (10-11-24) | 500 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-10-24) | 500 |
| యం. విల్సన్, నెల్లూరు | (14-09-24) | 500 |
| కె. ఆదిలక్ష్మి, డిస్ట్రిక్ట్ లైబ్రరి, ఒంగోలు | (24-09-24) | 500 |
| కె. ఐజక్‌సుకుమార్, ఒంగోలు | (14-8-24) | 500 |
| ఆర్. దేవికుమారి, పర్చూరు | (20-5-24) | 500 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (14-02-24) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (13-12-23) | 500 |
| బి. పరంజ్యోతి, హైదరాబాద్ | (11-12-23) | 500 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (24-11-23) | 500 |
| కె. నైటింగేల్, నెల్లూరు | (11-11-23) | 500 |
| శాంతాగ్రేస్, మచిలీపట్నం | (6-1-23) | 500 |
| వి. కస్తూరి, భీమవరం | | 500 |
| పి.వి.రెడ్డి, ఒంగోలు | | 500 |
| యస్. గోపి, పార్వతీపురం | (17-12-24) | 350 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | 20-11-24 | 350 |
| బి. జయరావు, బుచ్చిరెడ్డిపాలెం | (6-11-24) | 500 |
| కె. రాబర్ట్ ప్రభాకర్, ఉదయగిరి | (3-10-24) | 350 |
| వై. జోసఫ్, భీమవరం | (4-10-24) | 350 |
| జి. క్యాథరిన్, ఒంగోలు | (8-10-24) | 350 |
| వి. రత్నమ్మ, హైదరాబాద్ | (17-10-24) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (12-9-24) | 350 |
| కె. ఉదయకుమారి, కాకుమాను | (2-8-24) | 350 |
| జె. రాజేష్, ఒంగోలు | (6-7-24) | 350 |
| సి.హెచ్.స్వయంప్రభ, చిలకలూరిపేట | (18-3-24) | 350 |
| టి.యం. భగవాన్‌దాస్, కదిరి | (7-3-24) | 350 |
| కె. విజయకుమార్, ఒంగోలు | (1-3-24) | 350 |
| పి. దేవదానం, గుంటూరు | (24-2-24) | 300 |
| కె. రాయప్ప, పెదవడ్లమూడి | (5-8-23) | 350 |
| జి. కళావతి, ఒంగోలు | | 350 |
| కె. కల్పన, గోవా | | 350 |
| జి. వెంకటేశ్వర్లు, కొత్తపల్లి | | 350 |

చిన్నపిల్లల పేజి

# సాలెగూడు

పిల్లలూ బాగున్నారా? ప్రతి నెల హన్నాకృప మాసపత్రిక క్రమం తప్పకుండా చదువుతున్నారా? మీ కొరకు మంచి మంచి నీతి కథలు వ్రాయాలని ఎంతో ఆశపడుతున్నాడు. కానీ, అప్పుడప్పుడు పనుల వత్తిడి వలన వ్రాయలేక పోతున్నాను. మరి మీకు వేసవి సెలవులు దగ్గరపడుతున్నాయి కదా! ఈ సెలవల్లో ఏం చేయాలని నిర్ణయించుకున్నారు. చాలామంది బంధువుల ఇళ్ళకు వెళ్తారు కదా! అయినప్పటికీ మీరు దేవుని కొరకు ఏదైనా ఒక పని చేయాలని ఆశపడుతుంటే, మీరు బైబిలు పూర్తిగా చదవటానికి పూనుకోండి. దేవుడు మన కొరకు బైబిల్లో అనేక విషయాలు వ్రాయించాడు. అవేమిటో మనకు తెలియక దేవునికి దూరమైపోతున్నాము. కాబట్టి దేవున్ని గురించి తెలుసుకొని దేవున్ని దగ్గర్నుండి ఆశీర్వాదాలు పొందాలంటే మనం బైబిలంతా పూర్తిగా చదవాలి. మరి మనం ఈ నెల కథలోకి వెళ్దాము.

స్కోటిష్ పునర్నిర్మాణం జరిగేటప్పుడు ఒక భయంకరమైన యుద్ధం. ఆ యుద్ధంలో ఒక యువ సైనికుడు. అతని సైన్యాన్ని శత్రుసైన్యం దాదాపు ఓడించింది. అతనికి అతని సైన్యంలోని వారికందిరికి అర్థం అయ్యింది వాళ్ళు మమ్మల్ని చాలా త్వరగా ఓడిస్తారని. అందుకని అందరు ప్రాణభయంతో పరుగెత్తటం మొదలు పెట్టారు. శత్రుసైన్యం వాళ్ళు వెంట పడటం మొదలు పెట్టారు. ఇంకా వాళ్ళకి భయపడి ఆ యవ్వనస్థుడైన సైనికుడు చాలా వేగంగా పరుగెడుతూ పరుగెడుతూ చాలా దూరం వచ్చేసాడు. ఒక నిమిషం అలా ఆగి వెనక్కి చూస్తే వీళ్ళ సైన్యం వాళ్ళు కూడా ఎవరు కనిపించనంత దూరంగా వచ్చాడు.

అప్పుడు అతనికి ఒక గుహ కనిపించింది. అతని వెనకాల ఇంకా ఆ శత్రుసైన్యం వస్తుందని అర్థమైంది. ఇక పరుగెత్తలేక ఆ గుహలో దాక్కున్నాడు. అతను ఆ గుహలోకి వెళ్ళగానే ఆ చీకటిలో క్రింద పడిపోయి యేసుప్రభువుకి ప్రార్థన చేయటం మొదలుపెట్టాడు. అతను ఎంతో బాధతో కన్నీళ్ళు కారుస్తూ యేసుప్రభుని అడుగుతున్నాడు. ప్రభువా నన్ను నా శత్రువుల నుండి రక్షించు అని. అలాగే అతను దేవునితో ఒక ఒప్పందం చేసుకుంటాడు ఏమిటంటే నువ్వు నన్ను రక్షిస్తే నేను నా జీవితకాలమంతా నీ సేవకునిగా ఉంటాను అని యేసు ప్రభువుకి మాటిస్తాడు.

అప్పుడు అతను సహాయం కొరకు ఎదురుచూస్తూ ఉండగా. అతను ఉన్న గుహ ద్వారం దగ్గర ఒక సాలె పురుగు సాలె గూడు చేస్తూ కనిపించింది. అతను ఆ సాలె పురుగును చూస్తు అది ఎలా ఆ సన్నని తీగలను గుహ ద్వారం దగ్గర అటు ఇటు కడుతుందో అనుకున్నాడు. అప్పుడు అతను అనుకుంటాడు నేను యేసయ్యను నన్ను రక్షించమని అడిగితే ఆయన సాలె పురుగుని పంపించాడు ఏంటీ? నన్ను ఈ చిన్న సాలె పురుగు ఎలా కాపాడుతుంది? అనుకున్నాడు. ఎప్పుడు ఆ శత్రువులు వచ్చి అతను దాక్కున్న స్థలం కనుక్కొని అతన్ని చంపేస్తారా అని అతను చాలా భయపడుతూ ఉన్నాడు.

తరువాత కొంచెంసేపటికి అతని శత్రువులు వచ్చినట్లుగా కొన్ని శబ్దాలు వినిపించాయి. వాళ్ళు అందరు చిన్నగా గమనిస్తున్నారు ఎవరైన ఎక్కడైన దాగివున్నారేమో నని. అందులో ఒకడు తుపాకి పట్టుకొని గుహ ఎదురుగా నిలబడడం ఇతను గమనించాడు. అతన్ని చూసి ఇంక ఈ యవ్వనస్తుడు ఆ చీకటిలో వంగి ఆఖరి నిమిషంలోనైన అతని ప్రాణాలు కాపాడుకోవాలి అని చూస్తున్నాడు. అది తలచుకుంటే అతని గుండె వేగంగా కొట్టుకోవటం మొదలు పెట్టింది.

అప్పుడు ఆ శత్రు సైనికుడు గుహలోనికి ప్రవేశించబోగా ఆ సాలె గూడు అతనికి తగులుకుంది. అప్పుడు అతను వారి మిగిలిన సైనికులను పిలిచి ఇక్కడ ఎవరులేరు ఎందుకంటే ఎవరైన దీనిలోనికి వెళ్ళాలి అంటే ఈ సాలె గూడు తీసేసి వెళ్ళాలి. ఈ సాలె గూడు చెదిరిలేదు అంటే ఇక్కడ ఎవరు లేరు అని అన్నాడు. అప్పుడు ఆ సైన్యమంతా ఆ గుహలోనికి ప్రవేశించకుండా వెళ్ళిపోతారు. అప్పుడు ఆ యువకుడు దేవునికి స్తోత్రము చెల్లించి సైన్యం వెళ్ళి పోయిందని నిర్ధారించుకున్న తర్వాత బయటకు వస్తాడు.

చాలా సంవత్సరాలు గడిచిన తర్వాత ఈ యవ్వనస్తుడు ఏమైతే యేసుప్రభువుతో నిబంధన చేసుకుంటాడో అలాగే

అతను పాస్టర్‌గా మారి తన ప్రామిస్ నిలబెట్టుకున్నాడు.

అతను ఎప్పుడు ఒకటే చెప్తుంటాడు. ఎక్కడైతే యేసుప్రభువు ఉంటాడో అక్కడ సాలె గూడు కూడా ఒక గోడలా ఉంటుంది. ఎక్కడైతే యేసు ప్రభువు ఉండడో అక్కడ గోడ కూడా సాలెగూడు లాగా ఉంటుంది.

మనం కూడా యేసుని మన జీవితంలోకి ఆహ్వా నించుకోవాలి. అప్పుడు యేసు మనల్ని అన్నీ బాధల నుండి ఇబ్బందుల నుండి కష్టాల నుండి తప్పిస్తాడు.

పిల్లలూ, ఈ కథ నుండి మీరు ఏమి నేర్చుకున్నారు? మన కష్టాలలో బాధలలో ఆపదలలో మనం యేసయ్యకు ప్రార్థన చేస్తే ఆయన మన కష్టాల నుండి, బాధల నుండి, ఆపదల నుండి కాపాడటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. తనను ఆశ్రయించిన వారిని కాపాడటానికి తన దూతలను పంపించి తన బిడ్డలైన వారిని రక్షిస్తాడు. కాబట్టి మీకు ఎప్పుడైనా ఆపద సంభవించినప్పుడు యేసయ్యకి ప్రార్థన చేయండి. చేస్తారు కదూ!


3rd DAY CEREMONY



Smt. Bathula Anne Mary garu
W/o Late Shri Bathula Venkateswara Rao
DOB: 24-10-1944 DOD: 09-02-2025
Memorial service is scheduled on
Tuesday, 11th February 2025 at 6:30 pm
at our Residence:
"WHITE HOUSE" 269/2RT,
Vijayanagar Colony, Hyderabad.
Inserted by :
BATHULA Family
Ph:9849263436 / 9989663012/ 9849025752


# మీరు బైబిలంతా చదివేశారా?

దేవుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం బైబిలు గ్రంథము. ప్రపంచంలో మొదటిసారిగా ముద్రింపబడినది బైబిలు. ప్రపంచంలోనే అనేక భాషలలో, ఎక్కువ ప్రతులు ముద్రింపబడినది బైబిలు. ఈ భూమ్మీద మనం జీవించినంత కాలంలో మనల్ని సరైన మార్గంలో నడిపించేది బైబిల్ మాత్రమే. మనం దేవుని గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే బైబిల్ ద్వారానే తెలుసుకోగలం. చాలామంది గంటల తరబడి ప్రార్థన చేస్తారుగాని, బైబిలు ఎక్కువగా చదవరు. ఒకవేళ చదివినా ఏదో మన అవసరానికి చదువుతారే కాని, దేవుని గురించి తెలుసుకోవటానికి చదవరు. చాలామంది వాళ్ళ జీవితంకాలంలో ఒక్కసారన్నా బైబిలును పూర్తిగా చదవలేక పోవటం చాలా శోచనీయం. చాలా భక్తిగల క్రైస్తవులకు సైతం బైబిలు ఒకసారి పూర్తిగా చదువుదామన్న ఆలోచన కూడా రాకపోవడం విచారించదగ్గ విషయం. మనం ఒకరోజులో ఎంత సమయం వృధా చేస్తున్నామో ఆ సమయంలో కొంత సమయం బైబిలు చదవటానికి కేటాయించినా బైబిలు పూర్తిగా చదవటం ఏమంత కష్టం కాదు. మనకు కష్టం వచ్చినప్పుడో, మనం అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడో బైబిలు చదవటం కాదు, ప్రతిరోజూ కొంత సమయం బైబిలు చదవటానికి కేటాయించాలి. ప్రతిరోజూ మనం టీ.వి. చూడటానికి, ఆటలు ఆడటానికి ఎంత సమయం వెచ్చిస్తున్నామో, ఎంత సమయం వృధా చేస్తున్నామో మనకు తెలుసు. మనం దేవున్ని పరిశీలనగా తెలుసుకోవాలంటే అది బైబిలు చదవటం ద్వారానే తెలుసుకో గలము. కానీ సాతాను మనల్ని ఆ పని చెయ్యనియ్యదు. ఈనాడు అనేకమంది క్రైస్తవులు చెప్తున్న కారణం బైబిలు అర్థంకావటం లేదని. ఆసక్తి లేకుండా చదివితే ఏదీ మనకు అర్థం కాదు. దేవుని గురించి పరిశీలనగా తెలుసుకోవాలన్న ఆసక్తితో చదివితే దేవుడు మనకు తప్పక సహాయపడతాడు. మీరు ఇప్పటి వరకు బైబిలు పూర్తిగా చదవకపోయినట్లయితే నేడే ప్రారంభించండి. "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూల సమయం, ఇదిగో ఇదే రక్షణ దినము" 2కొరింథి. 6:2. బైబిలు పూర్తిగా చదవటాన్ని ఒక సవాలుగా తీసుకొని చదవటం ప్రారంభించండి. వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రారంభించండి. ఒకసారి త్వరగా పూర్తి చేసిన తర్వాత మరలా నిదానంగా అర్థం చేసుకుంటూ చదవండి. బైబిలును ఆదికాండం నుండి ప్రారంభించి ప్రకటన గ్రంథము వరకు క్రమంగా చదవండి. అంతేకాని ఉదయం పాత నిబంధనలో సాయంత్రం క్రొత్తనిబంధనలో చదవకూడదు. బైబిలు త్వరగా పూర్తి చేయుటకు దేవుడు మీకు సహాయము దయచేయును గాక! ఆమేన్!!

# బైబిల్ పద వినోదం - 03

## కయీను - హేబెలు

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించకూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హే | బె | లు | స | సా | ఝు | కో | బ | స | భ | చం | ద | నో | ళీ | కా |
| క | ది | గు | లు | ర | ల | ప | పే | న్ని | రిం | పు | నే | ద | దు | వ |
| ర | వాం | ఛ | గ | ము | నై | ము | రు | ధి | ప | ట | ల | అ | య | లి |
| స | త్క్రి | య | గీ | ప్ర | దే | శ | ము | అ | లే | వీ | కి | ర్ప | దే | అ |
| వె | లి | వే | యు | ట | జ | ర | క్త | ము | నం | తూ | రి | ణ | శ | ఖి |
| పా | న | పొ | శ | గ | ర్భ | వ | తి | వు | త | ర్పు | మ్మ | నీ | ము | ని |
| ప | మ | ల | డ | ఆ | సే | ద్య | ము | ల | ట | ది | ది | స్వ | ర | ము |
| ము | తు | ము | దా | పొం | చి | యుం | డు | ట | ట్టు | క్కు | శ | గి | తి | ది |
| అ | షే | ట | మొ | గు | రు | తు | బీ | ఛ | పె | వ | దే | కు | మె | లె |
| మం | సూ | య | ర | స | మి | క్కి | లి | ఆ | క్ష్య | బి | జ | రీ | రి | అ |
| ట | ద | య | ము | వా | డి | పం | తొ | న | ల | శి | క్ష | శి | ష | దో |
| ఏ | లు | ట | ప | కి | ట | తి | లు | డ | త | కా | పు | ర | ము | బి |
| ద | త | స | శా | ట | అ | మి | చూ | దం | త్ర | ఈ | రా | దు | అ | ను |
| చి | న్న | బు | చ్చు | కొ | ను | ట | లు | తి | వా | సం | పా | ద | న | యీ |
| గొ | ట్టె | ల | కా | ప | రి | కై | ఖ | ప్ర | ము | హ | నో | కు | శీ | క |

పేరు..............................గ్రామము..............................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు..............................

**'బైబిలు పద వినోదము-03'** పూర్తి చేసిన తర్వాత ఈ పేజీని ఫోటో తీసి అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి **15వ తేదీలోగా** మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకుండా పంపిస్తే, వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | |
|---|---|---|---|---|
| కయీను | హేబెలు | గొఱ్ఱెలకాపరి | సేద్యము | కోపము |
| సత్క్రియ | పాపము | అసూయ | చంపుట | కావలి |
| రక్తము | నోదు | గురుతు | దోషశిక్ష | ప్రతిదండన |
| మొర | దయ | అర్పణ | లక్ష్యపెట్టుట | వాంఛ |
| పొలము | స్వరము | శాపము | దేశదిమ్మరి | సారము |
| సన్నిధి | దిగులు | హనోకు | షేతు | పంట |
| మంద | తొలుచూలు | వాకిట | ప్రదేశము | ఏలుట |
| తూర్పుదిక్కు | మిక్కిలి | గర్భవతి | దేశము | నేల |
| పొంచియుండుట | భరింపలేనంత | పేరు | కాపురము | సంపాదన |
| చిన్నబుచ్చుకొనుట | వెలివేయుట | ఈరాదు | లెమెకు | ఆదా |